# అనూరాధ




"అనూ! నీవు కథలు వ్రాయాలి" అన్నాడు ఒక రోజున అనూరాధతో రఘు.

చిలిపిగా, అల్లరిగా నవ్వింది అనూరాధ.

"నిజంగా వ్రాసి తీరాలి ..." అని నొక్కి చెప్పాడు రఘు.

"ఏ కథా ... తమరి కథా!" క్రింది పెదవి నొక్కి పట్టి నవ్వసాగింది.

"ఛ నవ్వుతావు! తమాషాకి కాదు నేను చెప్పేది." సీరియస్గా కనుబొమలు ముడివేసి చెప్పాడు.

"అమ్మ బాబోయ్!" ఎగిరిపడింది అనూరాధ.

కంగారుపడ్డాడు రఘు. "ఏం?" అన్నాడు కాస్త తమాయించుకుని, అనూరాధని పట్టుకుంటూ.

"మరేం లేదు... మీరు నిజంగా వ్రాయమంటున్నారా?"

"ఆఁ" అన్నాడు క్వశ్చన్ మార్కు వేసి.

"నిజంగా ?" కళ్ళు పెద్దవి చేసి నవ్వు దాచుకుంటూ అడిగింది అనూరాధ.

"ఆఁ" అన్నాడు తల ఎగరవేసి రఘు.

"వద్దండీ. ప్లీజ్! మీ శృంగారాన్ని నేను పత్రికలకి ఎక్కిస్తే ఏ కన్నెపిల్లా కన్ను మూసి నడుం వాల్చలేదు. అందుచేత..." కిలకిలా నవ్వుతూ చెప్పింది అనూరాధ.

అనూరాధ తనని ఆట పట్టిస్తోందని గ్రహించాడు. రెండుచేతులతోఅనూరాధనిదగ్గరగాలాక్కుంటూ, "నువ్వు పచ్చి జాణవై పోతున్నావే!" అన్నాడు, కసిగా అనూరాధ ఎర్రని పెదవుల వైపు చూస్తూ.

నవ్వు దాచలేని పెదవుల్ని అతని చెంపలికి తాకించి ఒదిగిపోయింది అనూరాధ.

"అనూ! దేవుణ్ణి ఏమ్మని కోరుకున్నావ్?" అన్నాడు రఘు అనూరాధని ఓరగా చూస్తూ, కోవెలలో మంచి చోటు చూసుకుని కూర్చుంటూ.

నిర్మలంగా, పవిత్రంగా తల ఎత్తి చూసింది రఘుని, కూర్చున్న అనూరాధ.

"చెప్పవోయ్!" అన్నాడు కొబ్బరి ముక్క కొడుతూ.

"చెప్పనా?" అంది అనూరాధ కొంచెం రఘుకి దగ్గరగా జరుగుతూ.

"చెప్పు" అన్నాడు రఘు ఆశగా.

విడివడబోయిన పెదవుల్ని చేతి చివరలతో మూసుకుంటూ, "ఊహూఁ ఇక్కడ కాదు. ఇంటి కెళ్ళిన తరవాత చెపుతాను" అంది అనూరాధ.

"ఛ! నీతో వచ్చిం దదే. ఏదీ సరిగ్గా చెప్పవు." కాస్త తమాషాగా విసుక్కుంటూ కొబ్బరిముక్క విసిరాడు అనూరాధ మీదికి రఘు.

ఆ ముక్క అందుకుని మునిపంటితో కొరుకుతూ—

"పెద్ద గొప్ప! మీరు చెప్పుతున్నట్లు" అంది కవ్వింపుగా అనూరాధ.

"నేను చెప్పనా?" అన్నాడు నోట్లో కొబ్బరి ముక్క నములుతూ.

"చెప్పండి" అంది చెక్కిళ్లలోకి పొంగిన వేడి రక్తాన్ని చేత్తో రాసుకుంటూ, తల వంచుకుని.

"నీవు మంచి మంచి కథలు వ్రాయాలని కోరు కున్నాను."

ఆ సమాధానం విన్న అనూరాధ కళ్ళు క్షణకాలం రూపులు కోల్పోయాయి.

"మరి నువ్వు?" రెట్టించాడు రఘు.

"నేనా? నేను ... నేను ..." పెదవులు బిగించి గోముగా నవ్వేసింది అనూరాధ. ఆ నవ్వులోకి ఆశగా వెతుక్కున్నాడు రఘు పైకి లేస్తూ.

• • •

పాల వెన్నెల కురిపిస్తున్న చలువ జాబిల్లిని చూస్తూ, "అనూ!" అన్నాడు మార్దవంగా రఘు.

"ఊఁ"అంది అనూరాధ, మత్తుగా రఘు చెంపల మీద మెరుస్తున్న వెన్నెల కాంతిని చూస్తూ.

"అనూ, జాబిల్లిని చూస్తుంటే నీకేమనిపిస్తోంది!" చూపులు తిప్పకుండానే అడిగాడు రఘు.

"నాకా? నాకు..." అనూరాధ కనురెప్పలు బరువుగా వాలిపోయాయి. పెదవులు మధువులు చిమ్మాయి.

"చెప్పు, అనూ!" అన్నాడు, అనూరాధని కుడి చేత్తో దగ్గరకు లాక్కుంటూ.

"చెప్పు." రెట్టించాడు, అనూరాధ పెద్ద పెద్ద కన్నుల్లోకి చూస్తూ.

క్షణం రఘు చూపులతో చూపులు కలిపి, ఏదో చెప్పబోయి చటుక్కున ఆగిపోయింది. "ఉహూఁ. నేను చెప్పలేను." మోముని రెండు చేతులతో దాచేసు కుని, రఘు గుండెల్లోకి ఒరిగిపోతూ నసిగింది అనూరాధ మృదువుగా.

రెండు నిమిషాలు ఆమె వెన్ను నిమురుతూ అలా ఆగిపోయాడు. తరవాత ఆమెను గట్టిగా గుండెలకు హత్తుకుని, నుదుటి మీద మెత్తగా ముద్దు పెట్టు కుని ఆ పెదవుల్ని చెక్కిళ్లకు రాస్తూ క్రిందకు దించాడు. ఆ స్పర్శకు అనూరాధ పై మరిచిపోయి రఘు గుండెలకు హత్తుకుపోయింది.

"అనూ ..." రఘు పిలుపు చెవిలో.

"ఊఁ ..." ఏదో లోకంలో నుండి అనూరాధ సమాధానం.

"అనూ ... ఇలాంటి వెన్నెల్లో నీవు కూర్చుని మంచి మూడ్‌లో కథ వ్రాస్తుంటే చూడాలనుంది."

పై మరిచి ఉన్న అనూరాధ ఆ మాటలకు తేలిగ్గా నవ్వలేకపోయింది.

• • •

"అనూ! ఈ రోజు చాలా మంచి రోజు. మంచి కథ వ్రాయి." కాఫీ అందుకుంటూ అన్నాడు రఘు.

బిత్తరపోయింది అనూరాధ.

"ఏం, వ్రాస్తావా?" బుగ్గమీద చిటిక వేస్తూ గోముగా అడిగాడు.

"నేనా? !" అంది ఏదో అర్థం చేసుకోవడానికి ప్రయత్నిస్తూ అనూరాధ.

"నువ్వే." చిలిపి కళ్ళు కవ్వింపుగా కదిపాడు.

---

**ఒక శిల్పాన్ని మరో రూపంలో తీర్చిదిద్దాలని ప్రయత్నిస్తే ఉన్న రూపురేఖలు మారడం సహజం. అనుకొన్న విధంగా రూపొందదు. మగవాడి కోర్కెల దాహానికి ఆడది చల్లని పానీయం కావాలని ఆశ పడడం వరకూ బాగానే ఉంటుంది. శ్రుతులు తప్పి గతులుమారిన కోర్కెల సుడి గాలికి చల్లని బొమ్మ గడ్డగా మారి పోవచ్చు.**

---

"అయితే, సరేలెండి. అలాగే వ్రాస్తాను" అంది కళ్ళు తమాషాగా తిప్పుతూ.

గాలిలో తేలిపోయాడు రఘు. "నా అనూ ఎంత మంచిది!" చెక్కిలిమీద, మెడమీద ముద్దుల వర్షం కురిపించాడు. ఈ ఉప్పెనకు ఉక్కిరి బిక్కిరైన అనూరాధ అంతలోనే సర్దుకొని, 'ఏదోవంక... లంచానికి' అనుకుని నవ్వుకుంది.

"అనూ ... అనూ ..." హడావిడిగా పరుగెట్టు కొచ్చాడు రఘు వంటింట్లోకి, సరాసరి ఆఫీసునుండి.

రెండు గంటల ముందే వచ్చేసిన రఘుని తలఎత్తి చూసి ఆశ్చర్యపోయింది అనూరాధ.

అప్పడాలు వత్తుతున్న అనూరాధను చూసి ఇంకా ఆశ్చర్యపోయాడు రఘు.

"ఇదేమిటి, అనూ? అప్పడాలకి అర్జంటేమి టొచ్చింది ఇప్పుడు వత్తుతున్నావు?" విసుగ్గా ముఖం చిట్లించుకుని అన్నాడు రఘు.

ఆ మాటలకి పిచ్చెక్కినట్లయింది అనూరాధకి.

---

## ఎస్. ఖజానా

---

"ఆదేం, సార్?" అంది తేరుకుని.

"కథ వ్రాశావా?" చాలా ఆత్రతగా అడిగాడు రఘు.

ఆ అడగడం తీరు చూస్తుంటే నిజంగా మతి పోయింది అనూరాధకి.

"కథా ... కథేమిటి?" నసిగింది.

"కథేమి టేమిటి? ప్రొద్దుట వ్రాస్తానన్నావుగా?" గుచ్చి గుచ్చి చూస్తూ అడిగాడు రఘు.

"ఓహ్ అదా!" తలవంచుకుని అప్పడాలు వత్తుకో సాగింది.

"వ్రాసేశావా?" తేలిగ్గా గాలి పీల్చుకుంటూ అన్నాడు రఘు.

"ఆఁ" అంది తల బింకంగా ఎగరవేస్తూ.

"ఏది? ఎన్ని పేజీలు?" ముందుకు వంగుతూ అడిగాడు రఘు.

"పేజీలా!" రఘు కళ్లలోకి విచిత్రంగా చూసి తల దించుకుంది.

"ఊఁ ఎన్ని? సుమారుగా!" ఊగుతున్న ముంగు రుల్ని పెదవులతో అందుకుంటూ అన్నాడు.

"రెండు వందల పైచిలుకు." అర నవ్వు ఆపు కుంటూ చెప్పింది అనూరాధ.

"మై గాడ్!" అదిరి పడ్డాడు రఘు. నమ్మలేనట్లు చూశాడు.

"అమ్మ జాణవే!" అన్నాడు. "ఏదీ చూపించు" అని అడిగాడు.

క్షణం ఆగింది అనూరాధ. అప్పడాల కర్ర చేత్తో పట్టుకుని, చక్కని అంగ విన్యాసంతో గిర్రున తిప్పి ఎదురుగుండా అప్పడాల రాశిని చూపించి నవ్వుతూ చూసింది రఘు కళ్లలోకి.

రఘు అనూరాధ చేస్తున్న హాస్యం గమనించాడు. అతని ముఖం వివర్ణమైంది.

"అనూ ... ఇలా రా!" అన్నాడు, లేచి గదిలోకి వెళ్లుతూ.

అల్లరి చేస్తున్న అనూరాధ రఘులో వచ్చిన మార్పుకి బిత్తరపోయి లేచింది. చేతులు శుభ్రంగా కడుక్కుని పమిటతో తుడుచుకుంటూ గదిలో అడుగు పెట్టింది.

ఉన్నపాటున అనూరాధ నడుం చుట్టూ చేతులు బిగించి దగ్గరగా లాక్కున్నాడు రఘు.

రఘు అల్లరికి తేలికపడ్డ మనస్సుతో నవ్వుకున్నది అనూరాధ.

"అబ్బ! వదలండి... అవతల బోల్డు పనులున్నాయి." తేలిగ్గా విడిపించుకోబోతూ అంది అనూరాధ.

"అబ్బ! ఉండండి... ఇవతల బోల్డు పనులున్నాయి." కొంటెగా దగ్గరకు లాక్కున్నాడు రఘు.

"ఊఁ" అని సాగదీస్తూ గుండెల్లో ఒదిగిపోయింది అనూరాధ.

"అనూ! ఒక్కసారి కళ్ళు మూసుకో" అన్నాడు చెమ్మగిల్లిన అనూరాధ చెక్కిలిని తుడుస్తూ.

"ఏమిస్తారేం!" కనురెప్పలు గిలుకుతూ అడిగింది అనూరాధ.

"ఏదో! కళ్ళు మూసుకో. మూసుకోమంటుంటే?"

"ఊఁ" అంది దూరంగా జరిగి కళ్ళు మూసుకుని.

"కళ్ళు తెరు" అన్నాడు, ఒక మంచి పెన్, కాగితాలు అనూరాధ చేతిలో పెడుతూ.

కళ్ళు తెరిచిన అనూరాధ స్థాణువే అయింది.

"ఇవేమిటండీ!" అంది తడారిపోయిన పెదవులతో.

"ఇది పెన్. ఇవి కాగితాలు. ఈ పెన్ గోల్డు కలర్‌లో చాలా బాగుంది కదూ? అనూ! ఈ పాళీ షేప్ చూడు, చక్కగా అమిరింది. రెండు మూడు కొట్లు తిరిగి తిరిగి సెలెక్టు చేశాను. బాగుండలేదూ?" చెప్పుకుపోతున్న రఘుని పిచ్చిదానిలా...నిజంగా పిచ్చిదానిలా చూసింది అనూరాధ.

"ఇవన్నీ ఎందుకు!" భర్త కళ్లలోకి సూటిగా చూస్తూ అసహనంగా అడిగింది.

"ఎందుకేమిటి, అనూ! కథలు వ్రాయడానికి. అందుకే ఆఫీసులో పెర్మిషన్ పెట్టి మరీ వచ్చాను."

"మీరు వ్రాస్తారా?" తేలిగ్గా అడిగింది అనూరాధ.

"కాదు. అబ్బబ్బ! నీ కేం అర్థంకావడం లేదు. నువ్వు వ్రాయాలని తెస్తేను. ఈ రోజే వ్రాసేయి. కూర్చో. తొందరగా." విసుగ్గా చెప్పాడు రఘు.

"ఏమిటండీ ఈ పిచ్చి! మీ రింకా హాస్యం చేస్తు న్నారా?"

"హాస్యమా! నీమీద ఒట్టు — నిజంగా వ్రాయ మంటున్నాను."

"నిజంగానా?" బెక్కుతూ అడిగింది అనూరాధ.

"ఊఁ నువ్వొక మహా రచయిత్రివి కావాలి,

అందుకు నన్నేం చెయ్యమన్నా చేస్తాను. నువ్వు కష్టపడి వ్రాయి."

"నాకు రాదండీ!" అసహనంగా అంది.

"ఎందుకు రాదు? కష్టపడి వ్రాయి. కృషిచేస్తే తప్పక ఫలితముంటుంది."

"అబ్బ! అస లెలా వ్రాయాలో తెలియదండీ!"

"కూర్చుని ఆలోచించు. ఈ రోజు చాలా మంచిది. మొదలుపెట్టు" చెకి ళ్ళమీద మెత్తగా రాస్తూ అన్నాడు రఘు.

"నేను వ్రాయలేనండి." బలవంతం చేస్తున్న భర్తని అర్థం చేసుకోలేకపోతూంది అనూరాధ.

"ఎందుకు వ్రాయలేవు?"

"నాకంత స్టాండర్డు లేదండీ."

"ఎందుకు లేదు? ఆ సుబ్బిగాడి పెళ్లాం తుమ్మ మొద్దులా ఉంటుంది — వ్రాయడం లేదూ?"

"అందం ఉంటే సరిపోతుం దేమిటండీ!" ఉడుకుగా అంది అనూరాధ.

"అలా అని కాదనుకో. పైగా పి. యు. సి. పోయింది. అయినా చక్కగా వ్రాస్తుందే! నీకేం? నువ్వు బి. ఎ. పాసయ్యావు. ప్రయత్నిస్తే ఎందుకు వ్రాయలేవు?"

"చదువుకున్న వాళ్లందరూ వ్రాయగలరేమిటి?"

భర్త మూర్ఖత్వానికి విస్తుపోయింది అనూరాధ.

"ఎందుకు వ్రాయలేరు, అనూ? నువ్వు ప్రయత్నించు. నా మాట కాదనకు. కొంచెం ప్రయత్నించు. తప్పకుండా వ్రాయగలుగుతావు. ప్లీజ్! కూర్చో. వ్రాయి." అనూరాధని ఎత్తి కుర్చీలో కూర్చోపెట్టాడు.

అనూరాధకి నవ్వాలో, ఏడవాలో అర్థం కాకుండా పోయింది.

"అది కాదండీ. ఆ అప్పడాలూ అవీ డబ్బాల్లో సర్దుకోవాలి. వస్తానుండండి" లేచి వెళ్లిపోవడానికి ప్రయత్నించింది అనూరాధ.

"అహాఁ అవన్నీ నేను సర్దుతాను" అని లోపలకు పరుగు తీశాడు రఘు.

"అబ్బ! మీకేం తెలియదండీ!" అని వెనకగా వెళ్లింది అనూరాధ.

నిజంగానే అక్కడి కెళ్ళేసరికి ఏం తెలియకపోవడంతో కిమ్మనకుండా ఊరుకున్నాడు రఘు.

అనూరాధ అవన్నీ జాగ్రత్తగా సర్దుకుని, స్టౌ తీసింది వంట చెయ్యడానికి. ఒక్క పట్టున ముందు కురికాడు రఘు.

"అనూ, వంట నేను చేస్తాను. నువ్వెళ్ళు ... కథ వ్రాయి ప్లీజ్! నా మాట విను. లే."

"అబ్బ! అది కాదండీ!"

"ప్లీజ్! ఒట్టు. మరేం మాట్లాడకు. వెళ్ళు."

ఉస్సురంది అనూరాధ ప్రాణం. లేచి వచ్చి కుర్చీకి అంటుకుపోయింది. రెండు క్షణాలు కళ్ళు మూసుకుంది. ఏం జరిగిందో ఆలోచించుకోవడానికి చాలాసేపు పట్టింది. తల దిమ్ముగా అనిపించింది. భర్త మనస్సు, మాటలు ఎంతకీ అంతు చిక్కలేదు అనూరాధకి. అలా కళ్ళు మూసుకుని బరువుగా వెనక్కి వాలింది.

"అనూ! ఛ ఛ ... కథ వ్రాయమని పంపిస్తే నిద్ర పోతున్నావా? లే లే."

అనూరాధ కళ్ళు నులుముకుంటూ చూసింది భర్తని. క్షణంలో గుర్తొచ్చింది జరిగిందంతా. "అయామ్ సారీ!" చాలా వినయంగా చెప్పింది.

"బోడి సారీ నువ్వూను! పోనీలే. ఇప్పుడు కనీసం ఆ పెన్ తీసుకుని 'ఓం శ్రీరాములు' అని వ్రాసి లేచి ముఖం కడుక్కుని రా. భోజనం చేద్దువుగాని."

భర్త కెదురు చెప్పలేని అనూరాధ 'శ్రీరాములు' అని వ్రాసి పైకి లేచింది. వెళ్లి ముఖం కడుక్కుని వచ్చి, కంచాలూ అవీ సర్దుతూ అవస్థ పడుతున్న రఘుకి కొంత సాయం చేసి కంచం ముందు కూర్చుంది. అన్నం ఒక పక్క ఉడికి, ఒక పక్క ఉడకలేదు. బంగాళాదుంప ముక్కలు ఆనవాలు చిక్కకుండా పోయాయి. ఉప్పు మాత్రం ఉన్నానని నమ్మకం కలిగేలా చెప్పింది. చారు నిండా పసుపు. ఆ రోజు భోజనం ఎలా తినాలో అర్థం కాలేదు అనూరాధకి. రఘుమాత్రం అవన్నీ చిన్న చిన్న లోపాల్లా సరిపెట్టడానికి ప్రయత్నించాడు. పైగా, మరునాడు బాగా చేస్తానని హామీ ఇచ్చాడు. రఘు ఇచ్చిన హామీ వినగానే గుండె ఆగినంత పనయింది అనూరాధకి. అప్పటి కేం చెయ్యాలో తోచక లేచి పోయింది.

తాంబూలం వేసుకుని మంచం మీద వాలాడు రఘు. అనూరాధని మరీ మరీ కథ వ్రాయమని చెప్పి, ఒట్టుపెట్టి, ప్రోత్సహించి, ఉత్సాహంగా ముసుగుతన్ని పడుకున్నాడు. అనూరాధకి మతి పోయిన

దంతవైద్యులు అంటున్నారు

నియమానుసారం రోజూ పళ్లు ఇగుళ్లు తోముకుంటే ఇగుళ్ల బాధలను దంతక్షయాన్నీ అరికట్టుతుంది.

'ఫోర్‌హెన్స్ టూత్‌పేస్టును సక్రమంగా రోజూ వాడుచున్నవారు అయాచితంగా అంటున్నారు.

"ఫోర్‌హెన్స్ టూత్‌పేస్టును, ప్రతి రోజూ దానిని వాడమని నిర్దేశించిన వైద్యునికి నా మనఃపూర్వక కృతజ్ఞతలు"
(సంతకం) బిభూతిభూషన్ బోస్; కలకత్తా.

'మీ ప్రపంచ ప్రఖ్యాతమైన టూత్‌పేస్టును చాలా చిన్నతనం నుండి నియమానుసారంగా రోజూ వాడుతున్నాను ఈ నాటికీ నా పళ్లన్నీ చెక్కు చెదరకుండా వున్నాయి. అన్నిటి కంటె ఫోర్‌హెన్స్‌ను ఉత్తమమైనదిగా నేను నమ్ముతున్నాను. అది ఒక దంతవైద్యునిచే సృష్టింపబడిన టూత్‌పేస్టు కావటమే అందుకు ముఖ్య కారణం'
(సంతకం) ఎస్.ఎన్. ఛటర్జీ, కోయంబత్తూరు.

(జ్యాఫ్రీ మేనర్స్ అండ్ కం. లి., వారి ఏ ఆఫీసులోనైనా ఈ ప్రశంసా పత్రాలను చూడవచ్చును.

సక్రమ దంత సంరక్షణ కోసం, ఫోర్‌హెన్స్ టూత్‌పేస్టును, ఫోర్‌హెన్స్ డబుల్-ఏక్షన్ టూత్‌బ్రష్‌ను, రాత్రి, వుదయం, ఉపయోగించండి....నియమానుసారంగా మీ దంత వైద్యుని వద్దకు వెళ్లండి!




ఉచితం! "దంతములు, ఇగుళ్లు గురించి మీకు తో వలసిన శ్రద్ధ అనే వివరణాత్మకమైన రంగుల చిన్న పుస్తకము".

*మీ ప్రతి కోసం 25 పైసల తపాలా బిళ్లలను (తపాలా ఖర్చులకై) మేనర్స్ డెంటల్ అడ్వయిజరీ బ్యూరో, పోస్టు బ్యాగ్ నం. 10031, బొంబాయి-1కి ఈ కూపన్ తోపాటు పంపండి.

పేరు: ______ వయస్సు ______ Z-14

చిరునామా: ______

*ఇంగ్లీషు, హిందీ, మరాఠీ, గుజరాతీ, ఉరుదు, బెంగాలీ, అస్సామీస్, తమిళం, తెలుగు, మలయాళం, కన్నడ, వీటిలో మీకు కావలసిన భాష క్రింద గీతగీయండి.

ఫోర్‌హెన్స్ దంతవైద్యునిచే సృష్టింపబడిన టూత్‌పేస్టు

1Q5F-182 Tel

ట్నుంది. నిజంగా రఘుకి ఏమన్నా అయిందో, లేక తను కల గంటున్నదో అర్థం కాకుండా పోయింది. కిటికీలోనుండి నిండు జాబిల్లి జాలిగా చూస్తున్నాడు. సిగలో బొండు మల్లియలు దీనాతిదీనంగా మెడమీదకు జారుతున్నాయి. ఒక చల్లని గాలి తెర అనూరాధ మేనంతా జివ్వు మనిపించింది. ఆ క్షణంలో అనూరాధకి ఎదురుగా పడుకున్న రఘు, రఘు గుండెల్లో తను తల దాచుకున్నప్పటి వెచ్చదనం. . . ఇంకా అవి, ఇవి గుర్తు కొచ్చి కుర్చీలో కూర్చోలేకపోయింది. మెల్లగా లేచి, అడుగులో అడుగు వేసుకుంటూ మంచం దగ్గరి కొచ్చి రఘు పక్కనే పడుకుంది. మనస్సు తీయని కోరికల్తో తేలిపోతుంటే మత్తుగా రఘుని వాటేసుకుని దగ్గరగా జరిగింది. రఘు లేచాడు. తడుముకుంటున్నట్లు అనూరాధని పట్టుకున్నాడు. 'కీ' ఇచ్చిన బొమ్మలా అనూరాధ వైపు తిరిగి, "కథ వ్రాసేవా" అని గొణిగాడు.

"ఉహూఁ" అని అనూరాధ నసిగింది.

వెన్నుమీద ఎవరో చరిచినట్లు లేచి కూర్చున్నాడు రఘు. దానితో అదిరిపడి కూర్చుంది అనూరాధ మత్తు విడిపోయి.

"ఏం?" చాలా తీక్ష్ణంగా అడిగాడు రఘు.

బెదురుతూ భర్త ముఖంలోకి చూసింది అనూరాధ.

"ఎందుకు వ్రాయలేదు?" రెట్టించాడు రఘు.

"ఎందుకా? ఎందుకంటే ... రావడం లేదండి."

"కాస్సేపు ఆలోచించు. అదే వస్తుంది. లే." కొంచెం సౌమ్యంగా చెప్పాడు అనూరాధ కళ్లలో బెదురు చూసి.

అనూరాధ ఒక్కసారి తల ఎత్తి చూసింది. పయ్యెద కొద్దిగా జారింది. గుండెల్లో తీయని కోరిక జివ్వుమని లాగుతుంటే, కళ్లతో చెప్పడానికి వెనక్కి, ముందుకి వెదుకులాడింది.

అనూరాధ స్థితేమీ గమనించే స్థితిలో లేడు రఘు.

"లేచి కొంచెం వ్రాయి. ప్లీజ్!" రెక్క పుచ్చుకుని లేవదీయబోయాడు.

అనూరాధ మత్తుగా తాకింది రఘు శరీరాన్ని, మెత్తగా గుండెల్లోకి జారిపోతూ. ఆ స్పర్శకి అనూరాధని తనలో లీనం చేసుకుని కరిగించే వాడు ప్రతిసారీ రఘు. కాని, ఇప్పుడు రఘు మరో మూడ్‌లో ఉన్నాడు. అనూరాధ మూడ్ రఘుకి అర్థం కాలేదన్నట్లు విదిలించేశాడు.

"చెప్పేది నీక్కాదూ?" అని విసుక్కున్నాడు.

"నీ కసలు భర్తంటే గౌరవం లే"దని నిష్ఠూరం వేశాడు.

"నువ్వసలు మాట్లాడవ"ద్దన్నాడు.

"నీకు, నాకు ఇదే ఆఖరు" అని గట్టిగా అరిచాడు.

ఇంక అనూరాధకి తప్పలేదు. కళ్లలో నీరు తిరుగుతుంటే లేచి కుర్చీ దగ్గరకు పోయి కూర్చుంది. విసురుగా కలం చేతిలోకి తీసుకుని కాగితం మీద పెట్టుకుని అలాగే కూర్చుంది. టేబిల్ లైటు కాంతిలో అనూరాధ ముఖాన్ని ఆవేశం చల్లారి పడుకున్న రఘు చూశాడు.

చిన్న పెదవుల్ని సున్నాచుట్టి చిరాగ్గా కనుచూపుల్ని విసురుకుంటూ, తల మంచి నిర్లక్ష్యంగా, బెట్టుగా ఎగరవేస్తూ కనుబొమలు ముడివేసుకు కూర్చుంది. ఆ ఆకృతి చూడగానే తెలిసిపోయింది అనూరాధ మూడ్ బాగుండలేదని. కొంచెం సరిచెయ్యాలని లేచాడు.

మెల్లిగా అనూరాధ భుజం మీద చెయ్యి వేశాడు. అనూరాధ వెనక్కి తిరిగి చూడలేదు. మునిగెడ్డం పట్టుకుని తన వైపు తిప్పుకోబోయాడు. విదిలించి కొట్టింది అనూరాధ. బిగింపు సడలించడానికి కాస్త ముందుకు వంగి అనూరాధని చుట్టేశాడు. ఆ వేగానికి అనూరాధ పమిట జారిపోయింది. వేడిగాలి ఆ గుండెల్లో నుండి ఒక్క ఊపున బయటి కొచ్చి రఘు చెంపల్లో రక్తాన్ని ఉడికించింది. ఆ వేడి అణువణువుకి ప్రాకింది. మెత్తబడిపోయిన అనూరాధ మత్తుగా వదిలిన గాలి రఘు చెవిలో గుసగుసలాడింది. వేడెక్కిన రఘు ఆవేశంగా అనూరాధని ఎత్తుకుపోయి మంచం మీద పడుకోబెట్టి టేబిల్ లైట్ బటన్ నొక్కాడు.

మత్తులోనుండి తేరుకుంటూ, తడి పెదవుల్ని రఘు గుండెలకు తుడుస్తూ, "కబుర్లు చెప్పండి" అని మెత్తగా అడిగింది. అనూరాధని ఇంకా దగ్గరగా లాక్కుంటూ, "అనూ! నువ్వు పెద్ద రచయిత్రివై పోవాలి" అన్నాడు మార్దవంగా. విసిరివేసినట్లు ఉలిక్కిపడింది అనూరాధ.

"అబ్బ! మీ కింత పిచ్చేమిటండీ!" గోముగా గునిసింది.

"నిజంగా, అనూ! నిన్నొక్క పెద్ద రచయిత్రిగా పూలదండల్లో పెద్ద పెద్ద సభల్లో మొదటి సీట్లో కూర్చుని చూడాలని ఉంది."

"అదే, ఎందుకు అని అడుగుతున్నాను." రెట్టించింది అనూరాధ.

"ఎందుకేమిటి, అనూ! నీ కళ్లలో ఎంతో వింత కాంతి ఉంది. నీ కెంతో తెలివి ఉంది. బి. ఎ. సెకండ్ క్లాస్‌లో పాసయ్యావు. అలాంటి నిన్ను వంట ఇంటి కప్పచెప్పడం నిజంగా మహాపాప మవుతుంది. నీవు ఎంత చక్కగా వీణ వాయిస్తావు! అంత కళలకు నిధివైన నీవు విశ్శబ్దంగా ఈ పనికిరాని జీవితం గడపడానికి వీలులేదు." జాగ్రత్తగా వాదించసాగాడు రఘు.

"పేరు ప్రఖ్యాతులంటే ఎవరికి ఆశ ఉండదండీ! కాని, నాకు వ్రాయడం రాదండి." భర్తలో కొత్తదనాన్ని అర్థంచేసుకుంటూ చెప్పింది అనూరాధ.

"అదే అనవద్దంటున్నాను. వ్రాయాలనుకుంటే ఎందుకు వ్రాయలేవు?" బోలెడంత విసుగు రఘు గొంతులో ఉబికింది.

ఆ విసుగుకి బెదిరిపోయిన అనూరాధ "ప్రయత్నిస్తానండి" అని సర్దుకుంది.

"ఇప్పుడు నిద్ర వస్తోందా?" కాస్త మెత్తగా అడిగాడు.

ఆలోచించకుండా అబద్ధం ఆడేసింది అనూరాధ.

"సరే, ప్రొద్దుట తప్పకుండా వ్రాయాలి" అన్నాడు రఘు.

మరునాడు ప్రొద్దుటే లేచి వంటకు ఉపక్రమించబోయిన భర్తని జాగ్రత్తగా బ్రతిమాలుకుని తనే వంట చెయ్యడానికి ఒప్పించింది. రాత్రి తిన్న అన్నం జీర్ణంకాక కడుపులో తిప్పుతుంటే, తన వంట ఎంతైనా ప్రమాదమన్న నిజం మనస్సులో అనిపించి అనూరాధ రిక్వెస్ట్‌ని వెంటనే మన్నించాడు రఘు.

ఆ సాయంకాలం వరకు చల్లగా గడిచింది కాలం. ఒక ముప్పై ఏళ్ల మనిషిని వెంటబెట్టుకుని వచ్చాడు. టేబుల్ క్లాత్ మీద ఎంబ్రాయిడరీ చేస్తున్న అనూరాధ కంగారుగా లేచి నిలబడింది. అనూరాధని ఆ కుట్లు దారాలతో చూడగానే భగ్గుమనబోయి తమాయించుకున్నాడు. ఆ వచ్చినావిడ ఒద్దికగా చేతులు

★ తెలుగు-ఆంగ్ల భాషా బోధిని

3 నెలలలో ఇతరుల సహాయం లేకనే ఇంగ్లీషు చదువనూ, వ్రాయనూ, మాటాడనూ, అతి సులభంగా నేర్చుకొనవచ్చును. వెల రు. 6—25.

★ తెలుగు-హిందీ బోధిని రు. 4-00 లు.

★ 200 అనుభవ వర్తక రహస్యములు

సెంటు, సోపు, హేర్ఆయిల్, సిరా, పౌడరు, అగరువత్తులు, సాంబ్రాణి, మైనపువత్తులు వగైరా తయారుచేయు విధానము రు. 5—50.

KASTHURI AGENCY,
No. 34, P.K.G. Street, 1st Lane, Madras-1

కలం స్నేహితులు

స్త్రీ, పురుషులతో కలం స్నేహం చేయవచ్చును. ఉద్యోగ, ఆర్థిక, వివాహ, ఆరోగ్య, విద్య, వ్యాపార స్నేహ సంబంధాలు పెంపొందించుకోవచ్చును. దేశ విదేశాలలో మీ అభిమాన కలం స్నేహితులు వుండేలా చేసుకోవచ్చును. కనుక నేడే "కలం స్నేహితుల బృందం"లో సభ్యులుగా చేరండి. వివరాలకు 30 పై. లు ఈ క్రింది అడ్రసుకు వెంటనే మనియార్డరు చేయండి.

ప్రెసిడెంటు :
ఆశాజ్యోతి కలం స్నేహితుల
కలయిక బృందం,
కర్నూలు (ఆం. ప్ర.)


వ్రాతవలని సుఖమునకు
'క్రివేణి' ఇంకును
వాడుడు




అన్ని స్టేషనరీ షాపులలోను దొరకును
'కృష్ణవేణి' ఇంకుకు
క్లుప్తమైన పేరు 'క్రివేణి'

సెల్లింగ్ ఏజంట్లు :
నేషనల్ ప్రోడక్ట్సు
సిండికేట్
292, T. H. రోడ్, మద్రాసు-81.

Swastik



ఉచితకేటలాగుకై 40పై॥ పోష్టుస్టాంపులు పంపండి

మాటలతో పనేమి?

స్వయంగా చేరి చూడండి
లేదా వేలాది మా పూర్వ విద్యార్థులనడగండి.
లేదా మాకే ఒక కార్డు వ్రాయండి
ఏ యే సంవత్సరం ఏయే క్లాసులలో
ఎంతమంది ఉత్తీర్ణులో!
వారి పేర్లు నంబర్లేమిటో!
ఎన్ని హాస్టల్సు!
ఎటువంటి లేబొరేటరీ!
ఏ యే కోర్సులు, ఎంత ఫీజులు?
వివరాలన్నీ పంపగలము.
మీకూ నచ్చుతుంది. వచ్చి చేరండి.

రవి కళాశాల
బ్రాడీపేట, గుంటూరు-2.
డైరెక్టర్: C. V. N. ధన్, M.A.,
ఫోన్సు: 20917: 21192.
మెట్రిక్ క్లాసులు జూన్ 12 నుండి,
మిగిలినవి జులై 1 నుండి.

జోడించింది. అనూరాధ ప్రతినమస్కారం చెయ్య బోయింది. అది గమనించి అనూరాధ అరిచేతుల్లో చిన్నగా కొడుతూ, "అనూ! ఈవిడ పేరు తాయారమ్మ. వంటకని తీసుకొచ్చాను. నెలకి మూడు పదు లిస్తే ఇంట్లో ఇంకా పనులన్నీ చూసుకుంటూ నీకు సాయంగా ఉంటుంది" అని ముగించాడు రఘు.

అనూరాధకు ఊపిరి అందడం మానేసింది. నిలబడ లేక నిలువు గుడ్లేసుకుని కూలబడింది కుర్చీలో. రఘు ఆ వచ్చినావిడకు వంటిల్లు చూపించడానికి లోపలకు తీసుకు వెళ్ళాడు. పక్కనున్న కూజాలో నీళ్ళ గ్లాసుడు తాగి గుండెల్ని చేత్తో రాసుకుంది. తమాయించుకోవ డానికి అనూరాధకి మరో పది నిమిషాలు పట్టింది. అంతలో ఊడిపడ్డాడు రఘు వంటింట్లోనుండి. "అనూ! రేపటినుంచి ప్రతి నిమిషం ఆలోచించి కష్టపడి కథలు వ్రాయాలి. ఇంట్లో అన్ని పనులూ ఆవిడ చూసుకుంటుంది." సముదాయింపుగా చెప్పాడు.

"ఎందుకండీ? మనకి పనేముంటుంది! డబ్బు దండగ."

"అయితే అవుతుంది. జీవితానికి డబ్బు ముఖ్యం కాదు."

"జీవితాని క్కాకపోయినా మనుగడకు అవసరం కదండీ? ప్రశాంతంగా జీవిస్తున్న మనకి ఈ ఖర్చు అనవసరం." కాస్త తీక్ష్ణంగానే చెప్పింది అనూరాధ.

"పది రూపాయలకోసం ముందు, వెనక ఆలోచిస్తే భవిష్యత్తే అంధకారం అవుతుంది. బ్రతుకే గొర్రెతోక అవుతుంది. ఈ రోజు ఖర్చయినా ఫర్వాలేదు. రేపు నీవు వేలు సంపాదిస్తావు. అప్పు డివన్నీ ఈజీగా చూసుకో వచ్చు."

"నేను వేలు సంపాదించలేకపోతే? తొర్రలో ఉన్న పిట్టకోసం చేతిలో ఉన్న దాన్ని జారవిడుచుకున్నట్లు అవుతుంది. అవునా?" ఉక్రోషంగా చూసింది పగటి కలలు కంటున్న భర్తని.

"చూశావా నీ సమయస్ఫూర్తి! ప్లీజ్! మరేం మాట్లాడకు. కథ వ్రాయి. ప్లీజ్, అనూ! నీ భవిష్య త్తుని, నీతోపాటు నా భవిష్యత్తుని వెలుగులోకి తెచ్చు కునే అవకాశాన్ని నా కివ్వు. అంతకంటే మరేం కోరను." చకచకా అక్కడి నుండి వెళ్ళిపోయాడు రఘు.

కుడుతున్న సామగ్రి క్లాత్‌లో ఉండచుట్టి టేబిల్‌లో కుక్కేసి కాళ్ళు రెండు టేబిల్ మీద పెట్టు కుని, తల కుర్చీ కమ్మీకి ఆన్చుకుని పై కప్పుకేసి చూస్తూ కూర్చుంది అనూరాధ. ఎంత ఆలోచించినా ఏం ఆలోచించాలో తెలియకుండా పోయింది.

పెద్ద చప్పుడైతే ఒక్క ఉదుటున లేచి వంటిం ట్లోకి పరుగు పెట్టింది అనూరాధ. ఎదురుగా ఆవకాయ జాడీ పగిలిపోయి ఉంది. పై నుండి ఇత్తడి చెంబు పడి క్రింద నున్న జాడీ జీవితం ముగిసిపోయింది. నూనె అంతా నేలమీద పారాడుతూంది. ఏం చెయ్యాలో తోచని స్థితిలో, కొత్తదనం వీడని మర్యాదలో నిలబడి ఉంది తాయారమ్మ. అనూరాధకి చెప్పరానంత ఉడుకొచ్చింది. గిర్రున వెనక్కి తిరిగింది. అప్పటికే వెనకనుండి వడుగు లాంటి నడకతో రఘు వెళ్ళిపో యాడు. "ఏం చెయ్యమంటా"రని అడగబోయిన తాయారమ్మ అనూరాధ పోజు చూసి తెలివిగా ఊరు కుంది.

చర్రున గదిలో ప్రవేశించింది అనూరాధ. రఘు తల వంచుకుని పేపరు చదువుకోవటంలో మునిగి పోయినట్లు నటించసాగాడు. ఒక్క క్షణం ఆలోచిం చింది. ఏం చెప్పడానికి, మరేమిటో అడగడానికి నోరు రాక కాస్సేపు తటపటాయించి, మెల్లిగా రఘు వెనకగా వంగి రెండు చేతులతో రఘుని పెనవేసింది.

"ఏమిటి, అనూ?" అన్నాడు రఘు కాస్త గుండె కుదుటపడి, చిలిపిగా అనూరాధ చెంపలను తాకుతూ.

"చూడలేదా?" వెక్కిరింపుగా అంది అనూరాధ.

"ఆఁ అలాంటి పొరపాటు ఎవరికైనా జరుగు తుంది. కాస్త సర్దుకుంటే ..."

"సర్దుకోవడం ... ఏం సర్దుకోవడం? అయినా నాకేం రోగం వచ్చిందని ఈ సర్దుకోవడాలు?" అనూరాధ మనస్సులో బాధంతా కక్కేసింది.

"ఛ ఛ! అవేం మాటలు, అనూ! కథలు వ్రాయడ మంటే కృషి అవసరం. కృషి చెయ్యాలంటే అవకాశం ఉండాలి. నీకు అవకాశం కల్పించడంకన్న పెద్ద సహాయం నే నేమీ చెయ్యడం లేదు. అంతకన్న నా దేవతకి నేను చెయ్యలేక పోతున్నందుకు సిగ్గుగా ఉంది." మెత్తగా కళ్ళలోకి చూస్తూ చెప్పిన రఘు మాటల్లో ఏముందో గాని, అనూరాధ మొత్తానికి చల్లారిపోయింది. మెల్లిగా అతని ఒడిలోకి జారిపోవడం తప్ప మరేం చెయ్య లేకపోయింది.

అనూరాధను మరీ ప్రసన్నం చెయ్యడానికి రఘు తమాషాగా ఏదో చేశాడు. మత్తు విడిపోయేసరికి చాలాసేపు పట్టింది. అనూరాధ మెత్తగా చేతుల్ని విడిపించుకుని లేచి చీర సర్దుకుని వంటింట్లోకి వెళ్ళింది. అక్కడి పద్మవ్యూహం చూసేసరికి ఒళ్ళు జలదరించింది అనూరాధకి. ఆవకాయ నూనె ఇల్లంతా చక్కగా రంగవల్లులు తీర్చింది. అక్కడక్కడ వైతర ణిలా ఉన్న చిన్న చిన్న నూనె కాలువలలో చీమలు ఈదు లాడు తున్నాయి బారులు కట్టి. ఆవకాయ ముక్కలతో మూషిక రాజులు బంతులాడుతున్నాయి. ఒళ్ళు మండు కొచ్చింది. తాయారమ్మ ఈ యుద్ధ కాండ తన కేమీ పట్టనట్లు గుమ్మం మూలకి జారబడి చిన్న రకం గురక పెడుతూంది. ఆ మహాతల్లిని ఆ భంగిమలో చూసేసరికి చిర్రెత్తుకొచ్చింది. ఒక్క ఉరుకున గది లోకి పరుగెట్టి మత్తులో మూలుగుతూన్న భర్తని రెండు చేతులతో లేవనెత్తి కుడి చెయ్యి పట్టు కుని బరబరా వంటింట్లోకి లాక్కొచ్చింది. తన నంత డిస్టర్బ్ చేసినందుకు రఘు అనూరాధను చాచి కొట్టా లనుకుని చూశాడు. "బాబోయ్!" అనబోయి తమా యించుకుని అనూరాధని దొంగచూపులు చూశాడు. అనూరాధ పొగలు కక్కుతూంది. ఎగిరి గంతేసి తాయా రమ్మని లేపబోయాడు. కొంచెం మెల్లిగా పిలిచాడు. లేవలేదు. తరవాత చిన్నగా తట్టాడు. అబ్బే, చలనం లేదు. ఆ తరవాత కొంచెం గట్టిగా కొట్టాడు. అసలు కదలలేదు. గురక పెడుతున్న ముక్కు మూశాడు. నోరు దిగ్విజయంగా తెరుచుకున్నది. ఓడిపోయిన రఘు — "ఐయామ్ సారీ!" అని చల్లగా జారి పోయాడు. ఎన్నో అనాలనుకున్న అనూరాధ భర్త ముఖం చూసి జాలిపడి ఊరుకున్నది. రెండు నిమిషాలు ఆలోచించి, కొంగు బొడ్లో దోపుకుని అవన్నీ చక్క పెట్టుకోవడానికి వంగింది.

"అనూ!"

"ఊఁ."

"ఇంత పని ను వ్వొక్కదానివీ ఎలా చేసుకుంటావ్?"

"ఎందుకు చేసుకోలేను!"

"కాస్త తాయారమ్మ ఉంటే నీకు..."

"అవునౌను. అత్తగారికి ఎప్పుడూ వండి వడ్డించ లేదుగా? ఆ తాయారమ్మ నన్నా సేవించి తరిస్తాను." ఎకసక్కెంగా అన్నది అనూరాధ.

గుటకలు మింగాడు రఘు.

"నిజమే. ఆవిడవల్ల చిన్న పొరపాటు జరిగింది."

"మీరు ఒప్పుకుని క్షమార్పణ కోరుతున్నారా? అయినా అది చిన్న పొరపాటా?"

"పోనీ, పెద్దదే."

"పెద్దదా?"

"ఏమిటే, అనూ! చిన్నదన్నా ఒప్పుకోవు, పెద్దదన్నా ఒప్పుకోవు — ఎలా నీతో?"

కిలాకిలా నవ్వింది అనూరాధ, రఘు అమాయకత్వం చూసి.

"అనూ... అనూ... మరేం ..."

"ఏమిటి?"

"ఒక్క మాట."

"తాయారమ్మని మళ్లీ పనిలోకి పెట్టుకోమనా?"

"మరి? నువ్వలా అడ్డంగా వస్తే ఎలా?"

"మరి నిలువుగా రానా!"

"ఉహూఁ దగ్గరగా రా."

"అల్లరి ... అబ్బ! ఉండండి..."

"అనూ ... నువ్విప్పుడు ఎంత అందంగా ఉన్నావు!"

"సార్! ఇప్పుడే సూర్యోదయ మైంది."

"అవును కదూ ... మరిచిపోయాను... త్వరగా అన్నం వడ్డించు. ఆఫీసుకు టైమవుతోం దనుకుం టాను" అని అక్కడి నుండి గబగబా వెళ్లిపోయాడు రఘు. అనూరాధ తల వంచుకుని తృప్తిగా నవ్వుకున్నది.

• • •

"ఓయ్! అనూ ... అనూ ... ఎక్కడా?" ఇల్లంతా వెతుక్కుంటూ బాత్‌రూమ్ దగ్గరి కొచ్చి ఆగాడు.

"ఎందుకు?" లోపలినుండి అరిచింది అనూరాధ.

"ఎందుకేమిటి? త్వరగా స్నానం చేసి రా."

"అబ్బ! ఎందుకండీ?"

"ఏం లేదు. వంట పూర్తయిందా?"

"ఆఁ. కొద్దిగా చారు పోపు పెట్టాలి."

"నువ్వు త్వరగా రా. ఆ పని నేను చూస్తాను."

"అన్నీ వేసే ఉన్నాయి. చిన్న స్టీలు గిన్నెలో..."

"ఎస్, ఎస్. వెతుక్కుంటాను..."

పోపు భగ్గుమంటూంటే ఎగిరి గంతేసి సక్సెస్‌కి చప్పట్లు కొట్టాడు రఘు.

"ఎందుకండీ?" వెనకనుండి అడిగింది అనూరాధ.

"ఎందుకేమిటి? సినిమా టిక్కెట్లు." వెనక్కి తిరిగి నిలువు గుడ్లేసేశాడు స్నానం చేసిన అనూరాధని చూసి.

"తెచ్చారా?" అంది తల రుద్దుకుంటూ అనూరాధ.

మరి మాట్లాడలేదు రఘు.

"మాట్లాడరేమండీ? వెళ్లొద్దా!"

"వస్తావా?"

"అదేం ప్రశ్నండీ! ఎందుకు రాను?"

"మరి స్నానం చేశావుగా?"

"ఓహ్, అదా! పిల్లి బల్లమీదకు దూకింది. పాలు తొణికి తలమీద పడ్డాయి. అందుకని తలకి స్నానం చేశాను." నవ్వుతూ చెప్పింది అనూరాధ.

ఎగిరి గంతేసి అనూరాధని రెండు చేతులతో గుండె లకు హత్తుకున్నాడు. "బ్రతికించావు, అనూ! బలే నిరుత్సాహపడ్డాననుకో. రా, రా! త్వరగా భోజనాలు చేసేద్దాం."

• • •

"ఇదేం కూర?"

"బంగాళాదుంప పోపండి."

"అందుకే ఆవ వాసన వేస్తోంది."

"అందులో ఆవ వెయ్యలేదండీ." అమాయకంగా అన్నది అనూరాధ.

"అయితే చారులో దనుకుంటాను. మంచి భలే వాసన వేస్తోంది." సర్దుకోబోయాడు రఘు.

"ఇంకా నయం అన్నంలో దన్నారు కాదు!"

"అసలు ఎందులోనూ వేయలేదా ఆవ?"

"ఉహూఁ వెయ్యలేదు."

"మరేమిటి ఇంత కమ్మగా ఉంది?"

"సినిమా టిక్కెట్లనుకుంటాను."

"చ కొంటె పిల్లా! నీకు మరీ చిలిపితనం ఎక్కు వవుతోంది."

"ఆఁ శ్రీవారి సాహచర్య భాగ్యం." కళ్లు గమ్మ త్తుగా కదిపింది.

"అనూ! నీ వంట అమోఘం. ఈవేళ చాలా రుచిగా ఉంది." మెచ్చుకున్నాడు రఘు.

"నిజంగా?" మెత్తగా అడిగింది.

"ఒట్టు!"

"పొండి."

"అదిగో! నిజం చెప్పితే నమ్మవు."

"ఊఁ. ఊఁ."

"అనూ! ఈ సినిమా చాలా క్లాసికల్ పిక్చరు."

"కొంచెం బంగాళాదుంప కూర వేసుకోండి."

"వద్దులే. ఈ సినిమా వ్రాసింది ఒక మహా రచయిత్రి."

"ఫర్వాలేదు. కొంచెం వేసుకోండి."

"ఆ. ఆఁ. చాలు. ఆ రచయిత్రికి ఈ నవలకే ఉగాది పోటీలో నాలుగువే లొచ్చాయి. మళ్లీ దాన్ని మూడు వేలిచ్చి సినిమా వాళ్లు తీసుకున్నారు."

"కొంచెం పచ్చడి వేసుకోండి. అల్లం పచ్చడి. ఈ పక్కింటి బామ్మగా రిచ్చారు."

"ఆవిడ కెక్కడిది?"

"వాళ్లింట్లో పెట్టుకున్నారట. నేనూ..."

"రేపు పడుదువు గానిలే!"

చురుక్కున చూసింది అనూరాధ భర్తని.

"అది పట్టుకునే కాలం వెళ్లిపోయిందండీ." కసిగా అన్నది.

"మళ్లీ వస్తుందిగా? ఏం, విను మరి, నిజంగా ఆ సినిమా ఎంత బాగుందండీ — చాలా కేంద్రాలలో శతదినోత్సవం చేసుకుందట."

"అహఁ. అలాగా?"

*"అలాగా ఏమిటి! అందులో సంభాషణలు చాకుల్లా వ్రాసిందట. ఒక్కొక్క పాత్రని సజీవంగా తీర్చి దిద్దిన దట."*

శ్రీమతి యలమంచిలి ఝాన్సీలక్ష్మి
రచనలు

| | | |
|---|---|---|
| వెలుగునీడలు | (నవల) | 6-00 |
| మనుషులు-మమతలు | " | 6-00 |
| అనూరాధ (ఆరాధన) | " | 5-00 |
| రాగమయి | " | 5-50 |

ఏ రెండు పుస్తకాలు ఒకేసారి
పొందగోరినా పోస్టేజి ఉచితం
నేడే మీ వి.పి.పి
ఆర్డరు పంపండి!
నవజ్యోతి పబ్లికేషన్స్
ఏలూరు రోడ్డు.... విజయవాడ.2

మీరు నిరుద్యోగులా ?

అధిక వ్యయాలు, చదువులు, పిల్లల పెళ్ళిళ్ళు, ఇల్లు మొదలైన వాటివల చికాకు పడుతున్నారా ? అయితే "తీరిక కాలంలో పెట్టుబడి లేకుండా రు. 400/- లు గడించటం ఎలా" అన్న దాన్ని వివరించే ఉచిత లిటరేచరు కొరకు వ్రాయండి.

SHAKTI AGENCIES,
(WAP) Qutab Road, Delhi-6

WHEN NATURE FAILS
మరింత ఎత్తు
మీరు మరింత పొడుగు కాగలరు
( 2 నుండి 8 అం. వరకు పూచీ)

మీరు పొడుగు పెరగ దలచుకుంటే ప్రపంచ ప్రఖ్యాతిపొందిన మా హైటెక్స్ HYTEX ఔషధాన్ని వాడండి. వయోపరిమితి లేదు. స్త్రీలు, పురుషులు కూడ పుచ్చుకోవచ్చు. HYTEX ప్రజలలో ఎన్నికైన వారికోసం ఉద్దేశించబడింది. వెల: బుడ్డి 1 కి (20 TABS) Rs. 3.75 పోస్టేజి అదనం.

SCIENCE HAS SOLVED
THE PROBLEM

STOP GREY HAIR పిన్నగ అగుపించండి, మరి మీరు పిన్నవారైనట్లే మీకు అనిపిస్తుంది. ప్రపంచంలో మెరెక్కడా లభించదు. సంవత్సరాలుగ జరిపిన పరిశోధనా ఫలితమైన బాల్‌కాలాతేల్ BAL KALA TEL BRILLIANTINE HAIR COLOUR అద్భుతంగా తెల్ల జుట్టును శాశ్వతంగా వేళ్ళ నుంచి నల్లబడేలా చేస్తుంది. వెల : బుడ్డి 1 కి Rs. 3|- ONLY. పోస్టేజి అదనం. 3 బుడ్లు Rs. 7.50 పోస్టేజి ఉచితం. షరా : ఉత్తరాలు ఇంగ్లీషులో వ్రాయండి.

*M|s. UNITED COMMERCIAL COY.,*
Beat No. 31, (A.P.W.|6),
Flat Door No. 3883 X,
Ambala Cantt. (N. India).

భూగర్భ జల పరిశోధకులు

పాతాళ గంగ కల ప్రదేశములను కనిపెట్టి వాటి లోతు, వ్యవసాయమునకు సరిపడు జలాధారను చెప్పగలరు. కొత్త బావులు, గొట్టపు బావులు త్రవ్వుటకు ముందు వీరిని సంప్రతించండి.

ఎస్. పి. ప్రేమచంద్రరావు బి. ఎస్‌సి., వాటర్‌డివైనరు

C/o కల్కి ప్రింటింగ్ ప్రెస్, 3—6—476, హిమ్మాయత్ నగర్, హైదరాబాద్-29. (ఫోను: 36322)

దీర్ఘరోగులకు ఉత్తమ సిద్ధవైద్యము



దిగులు పడవద్దు. దేహపుష్టి, నరముల బలహీనత యవ్వనశక్తిని గురించి, ఉబ్బసము (దమ్ము) కుష్టు, బొల్లి, చర్మ వ్యాధులు, కడుపులో నొప్పి, చెవుడు మొదలగు వాటికి నమ్మకంగా చికిత్స చేయబడును. మాకు వ్రాయండి.

శ్రీ బాలాజీ వైద్యశాల,

డా॥ పి. కుమారస్వామి దేవర, ఫోన్: 551, తెనాలి. బ్రాంచి: 9-డి, శివాజీ స్ట్రీట్ మద్రాసు-17.

Suvarna

6 వ వార్షిక బంపర్

లిట్‌క్విజ్ నెం. 98

రు. 1,25,000

ముగింపు తేది: 13—7—72

లిట్‌క్విజ్ పిక్లీ ఉచిత కాపీ కొరకు వ్రాయండి

లిట్‌క్విజ్ ప్రైవేట్ లిమిటెడ్, బొంబాయి - 7.

తెల్ల వెంట్రుక లుండవు

పొగడడం మాకు ఇష్టం లేదు. కాని మా 'కేశ్ రంజన్' ఆయుర్వేదిక్ సెంటెడ్ ఆయిల్ చే తెల్ల వెంట్రుకలు నల్లవిగామ్మారి, అటుపైన నల్లని వెంట్రుకలే వచ్చును. ఈ ఆయిల్ జ్ఞాపకశక్తి, కంటిచూపు వృద్ధి పరచును. లాభంపొందినవారు 1000 మందికిపైగా మాకు వ్రాసియున్నారు. రాళ్ల తీసికొను చెప్పు వాసము ధర రు. 10/—

**Bharat Treatment Centre (B)**
**P.O. Katri Sarai (Gaya)**


"మీ కంచం అలాగే ఉన్నది. అసలు టైమెంతయింది?"

"అరెరె! ఏడున్నర. పిక్చరు మొదలుపెట్టి గంట అయింది."

"అబ్బబ్బ! పాడు వర్ణన మొదలుపెట్టారు. నడవండి." కంచంలో చెయ్యి కడిగేసుకున్నది అనూరాధ.

"అవతల సినిమా తగలేశావు. ఇవతల నేను చెప్పాలనుకున్నది చెప్పనివ్వలేదు." బట్టలు వేసుకుని ధుమధుమ లాడుతూ రిక్షాకోసం వెళ్లాడు రఘు.

• • •

"అనూ!"

"ఊఁ!"

"బాగుందా పిక్చరు?"

"చలం హాస్యం చాలా బాగుంది."

"సన్నివేశాలు, ఆయా ఫీలింగ్సు, మాటలు జాగ్రత్తగా గుర్తు పెట్టుకో."

"ఇంతకీ ఈ పిక్చర్‌లో హీరో ఎవరండీ?"

"అన్ని సీనులూ కళ్లకు కట్టినట్లున్నాయి — చూశావా? అలా వ్రాయాలి."

"అబ్బ! హీరో ఎంతకీ రాడేమిటండీ!"

"వస్తాడులే. అనూ! నువ్వు బాగా నవలలు వ్రాయాలి. నీ నవలలు సినిమా తీస్తే — మనిద్దరం ఇలా కూర్చుని చూస్తుంటే ..."

అనూరాధ భుజంమీద చెయ్యి వేసి దగ్గరగా జరిగాడు.

అనూరాధ చెంపలు ఎరుపెక్కాయి.

ఆ సీట్లో ముసలి సన్యాసి ఎవడో ఖంగుమనిదగ్గాడు. రఘు దూరంగా జరిగాడు.

• • •

"అనూ!"

"ఊఁ." చాలా తీవ్రంగా ఉన్నది స్వరం.

"కోపం వచ్చిందా?"

"ఎందుకు?"

"అనూ! ప్లీజ్! ఇటు తిరుగు."

"......"

"అరె! తిరగమంటుంటే? అదుగో మరి, అదే!"

"......"

"అనూ! నా ఒళ్లు చూడు, ఎంత వేడిగా..."

విసిరి కొట్టింది అనూరాధ...

"పోనీలే. నీ కదే న్యాయమైతే నే నిలాగే ఏడుస్తూ పడి ఉంటాను." ఏడుపు గొంతులోకి తెచ్చుకుంటూ అన్నాడు రఘు.

అప్పటికీ అనూరాధ చలించలేదు.

"అనూ! ప్లీజ్! నిజంగా ఒట్టు. అది నీ కథివానం లేని వటుడి పిక్చరని నాకు తెలియదు. తెలిస్తే టిక్కెట్లు కాన్సిల్ చేసి తీసుకు వచ్చేద్దును."

"......"

"ఒట్టు అన్నాగా? ఇటు తిరుగు. ప్లీజ్!"

"గొప్పేలెండి." రఘు స్పర్శలోని వెచ్చదనం నుండి అప్పైన దూరంగా ఉండలేకపోయింది అనూరాధ.

"అనూ! తల ఏదో వాసన వేస్తోందేమిటి?"

"అవ వాస ననుకుంటాను." వెక్కిరింపుగా అన్నది అనూరాధ.

"ఛ, అల్లరి పిల్లా! ఆఁ ఆఁ. సాంబ్రాణి ఎక్కడిది?"

"నెత్తిమీదది."

"అబ్బ! నీక్కోపం ఒక పట్టానా పోదు కదూ? తలంటుకున్నావా?"

"మరే!"

"అందుకే చాలా బాగుంది."

"థాంక్స్!"

"అదుగో, ఆ కోపమే వద్దనేది."

"......"

"అనూ! నీ వెంత అందంగా ఉంటావు!"

"నేను వాడి నెవడినో అయితే..."

"ఎవడు?"

"అదే కాళిదాసో, ఎవడో ..."

"......"

"అయితే నీ మీద ఒక మహా కావ్యం వ్రాసి, నీ సౌందర్యం చెరిగిపోని విధంగా ఈ ప్రపంచంలో ఉంచుదును."

అనూరాధ నవ్వుకున్నది.

"అనూ! నీ వెందుకు వ్రాయకూడదు?"

"మీ అందాన్ని శాశ్వతం చెయ్యాలని కోరికగా ఉందా?"

"ఊఁ కథలు వ్రాస్తావా?"

"ఎందుకు? కాని, మీ అందాన్ని శాశ్వతంగా ఈ ప్రపంచంలో సజీవం చెయ్యబోతున్నాను."

"అంటే?"

"మీకు బాబు పుట్టబోతున్నాడు..."

"ఆఁ!" అనూరాధ అనుకున్నంతగా రఘు ఆనందించలేదు.

అనూరాధ ఆశ్చర్యపోయింది.

• • •

"అనూ!" నిర్లిప్తంగా పిలిచాడు రఘు.

"ఎందుకండీ?" చేతులు తుడుచుకుంటూ వచ్చింది అనూరాధ.

"ఏం చేస్తున్నావ్?"

"వంట, సార్!"

"అనూ! శ్రీనివాసరావు గారి ఇంట్లో పదేళ్ల పిల్ల ఉంది. కాస్త ఆసరాకి తేనా?"

"అబ్బ! ఇప్పటినుండే మీ బాబుకి రాజభోగాలు కావలి సొచ్చాయా?" ఎరుపెక్కిన చెక్కిళ్లని అర చేతుల్లో దాచుకుంటూ నిండుగా నవ్వింది అనూరాధ.

"అది కాదు. నీకు కాస్త తెరిపిగా ఉంటుందని."

"మీరు బాబుతో ఆడుకోవచ్చనా?"

"......"

"నా కేమండీ ఇప్పటి నుండి మరీ అంత అపురూపం!"

"అనూ!"

"నే నో మాట చెప్పనా?"

"చెప్పండి."

"నీవు మనస్సులో ఏమనుకోవుగా?" అనూరాధని రెండు చేతులతో దగ్గరగా తీసుకుంటూ అన్నాడు.

"అనుకోనండి."

"ఏమీ నన్ను అపార్థం చేసుకోకూడదు." అనూరాధని గుండెలకి హత్తుకున్నాడు.

ఆ క్షణంలో అనూరాధ రఘు ఎంత పెద్ద తప్పు చేసినా క్షమించడానికి సిద్ధంగా ఉన్నది.

"చేసుకోనండి." మందస్వరంతో చెప్పింది అనూరాధ.

"అనూ! మరి ... నువ్వు కథలు వ్రాయాలి ... వ్రాయవా?"

"వ్రాస్తానండి." ఏం చెప్పాలో తెలియలేదు అనూరాధకి.

"అందుకు చాలా కృషి చెయ్యాలి. చేస్తావా?"

"చేస్తానండి." అయోమయంగా ఉంది అనూరాధకి.

"అయితే మన కిప్పుడు పాప లొద్దు ... అంటే ఇప్పు డెన్నో మాసం?"

"మూడు వస్తుందండి." బెరుకుగా చెప్పింది.

"అయితే మంచి డాక్టరుని కన్సల్ట్ చేద్దాం."

కళ్లలో నీరు గిర్రున తిరిగింది.

"అనూ! నీ మీద కోపంతో నే ననడం లేదు."

అనూరాధ రఘు గుండెల్లోనుండి తల తియ్యలేదు.

"అనూ! ఒక్కసారి ఆలోచించు. మన బంగారు భవిష్యత్తు ఎంతగా చీకటి అయిపోతుంది?"

చటుక్కున రఘు చేతులు విడిపించుకుని ఒక్క ఉదుటున వంటింట్లోకి పరుగు పెట్టింది అనూరాధ.

* * *

"అనూ! డాక్టర్ హాస్పిటల్‌లోనే ఉన్నది. వెడదాం, పద." ఆఫీసునుండి వస్తూనే చెప్పాడు రఘు.

"ఎందుకు?" ఎర్రబడ్డ కళ్లని దాచుకుంటూ అడిగింది అనూరాధ.

"ఎందుకేమిటి, పిచ్చిపిల్లా! ప్రొద్దుట చెప్పానుగా?"

"......"

"అరె, అనూ! అదేమిటి బాధపడుతున్నావా?"

"......"

"ఛఛ! నీకేమీ భయం లేదు — నేను తోడుంటాగా?"

"......"

"అనూ! నీ బాధలోనైనా, ముఖంలోనైనా సగం వరిగ్గా పంచుకుంటాను." పెదవుల్నిఅందుకోబోయాడు. చురుకుగా తప్పుకుని నవ్వింది.

"ఛఛ! ఏమిటి, అనూ? ఎడ్యుకేటెడ్ అయి ఉండి కూడా అంత బ్రూట్‌గా బిహేవ్ చేస్తావ్?"

"......"

"లే. త్వరగా బట్టలేసుకో. రిక్షా పిలుస్తాను." వెళ్లబోయాడు రఘు.

"ఏమండీ!" పిలిచింది అనూరాధ.

ఆగాడు రఘు. "ఏం, అనూ?"

"నాలో పెరిగే బిడ్డమీద నాకు ఎంతవరకు హక్కు ఉన్న దంటారు?"

"సెంట్ పెర్సెంట్."

"అయితే తల్లిగా నా మాట పాటిస్తారా?"

"ఎస్, మేడమ్!" రఘు నవ్వాడు. కాని, అనూరాధ వినిపించుకోలేదు.

"ఏమిటి నీ థాట్?"

"ఏం లేదు. ఒక్క మాట. నా కీ పాప కావాలి. నే నిప్పుడు తల్లిని కావాలి."

"అనూ!" అరిచాడు రఘు.

"......"

"నీవు తల్లివి కావాలనుకుంటే మరొక్క సారి..."

"కాదు. ఇప్పుడే." నొక్కి చెప్పింది.

"ఇప్పుడు కుదరదు." ఇంకా గట్టిగా చెప్పాడు.

"......"

"నీ విప్పుడు బయలుదేరి తీరాలి."

"......"

"లే, త్వరగా. అనూ!"

"నన్ను డాక్టరు దగ్గరికంటూ తీసుకెడితే ఈ మాటే చెపుతాను. నా బిడ్డని నాకు దూరంచేసే హక్కు ఎవ్వరికీ లేదు."

"అదేనా నీ నిశ్చయం?" కనుబొమలు ముడివేసి అడిగాడు రఘు.

"ఆఁ."

"మారదా?"

"మారదు."

"ఇది నా ఇల్లని, నా మాటకి ఒక విలువ ఇవ్వాలని మరిచిపోయావా?"

"అయామ్ సారీ! ఈ విషయంలో దానికి ప్రాముఖ్యం లేదు."

"అంటే నీకు, నాకు సంబంధం లేదనా?"

"ఛఛ! అవేం మాటలండీ!"

"మరి నీ మాటల కర్థ మేమిటి?"

"ఏం లేదు."

"ఎందుకు లేదు?"

"......"

"అయితే సరే. నీ ఇష్టం." వేగంగా అడుగులు వేసుకుంటూ వెళ్లిపోయాడు రఘు. రెండు చేతుల్లో ముఖం దాచుకుని వెక్కివెక్కి ఏడ్చింది అనూరాధ. రఘు ఎందు కిలా మారిపోయాడో ఆమె కర్థంకాలేదు.

"అనూ! నాకు 'నాన్నా' అనే బాబు కావాలి" అనే రఘు ఇంత కఠినంగా ఎందుకు మారిపోయాడో తెలియడం లేదు అనూరాధకి.

* * *

"ఏమిటండీ ఇంత పొద్దుపోయి వచ్చారు?" తలుపు తీస్తూ అంది అనూరాధ.

"......"

"ఇంతవరకు ఒంటరిగా ఉండాలంటే ఎంత భయంగా..."

"నీకా భయం?"

"అదేం మాటండీ! అంత కోపం ఎందుకు?"

"నాక్కోపం ఏమిటి!"

"లేకపోతే ఆ మాటలేమిటి? ఎప్పుడైనా ఇంత పొద్దు పోయేవరకు నేను మీకోసం ఎదురుచూస్తున్నానా?"

"......"

"ఎందుకండీ మీ రిలా నన్ను కష్టపెడతారు?"

"......"

"పోనివ్వండి. భోజనానికి రండి."

"......"

"మిమ్మల్నే, భోజనానికి రండి."

"నీవు భోజనం చెయ్యి."

"ప్లీజ్! భోజనానికి రండి."


"నాకు ఆకలిగా లేదు."

"ఎందుకు లేదు? పోనీ, కొంచెం తినండి."

"వద్దంటుంటే?"

"ప్లీజ్! మీకోసం ఇంతవరకు ఎదురు చూస్తున్నాను."

"నా మీద నీ ప్రేమ అమోఘం!"



ఆకలా?

చిత్రం—డబ్ల్యు. జె. నవీన్‌కుమార్

"......"

"వెళ్లు. భోజనం చెయ్యి."

"......"

"వెళ్లు." రఘు మంచం ఎక్కాడు. వంటింటికి గొళ్లెం పెట్టి వచ్చింది.

"భోజనం చేశావా?"

"ఎలా చేస్తాననుకున్నారు!"

"ఏం, ఏమొచ్చింది?"

"......"

"ఇక్కడ పడుకో అక్కర్లేదు."

"కారణం?"

"ఓహో! ఇదెప్పటినుండి?"

"ఏది?"

"అన్నింటికి నేను సంజాయిషీలు చెప్పడం..."

"నేను సంజాయిషీ అడగడం లేదండీ!"

"ఆ అడుగుతున్న తీరే చెపుతూంది."

"......"

"అనూ! నీ మనస్సులో నా మాటకు విలువ లేదు. నేను ఒక పనికిమాలిన వెధవాయిని."

"అబ్బ! ఎందుకండీ ఆ పాడు మాటలు! నేను కథలు వ్రాస్తా నంటున్నానుగా?"

"నువ్వేం వ్రాయ నక్కరలేదు."

"అలా అంటే ఎలాగండీ! నన్నెలాగైనా శిక్షించండి. కాని, మీరు భోజనం మాత్రం మానెయ్యద్దు." కన్నీళ్లు విదిలించింది అనూరాధ.

"నేనేమీ అంత త్యాగపురుషుణ్ణి కాదు."

"......"

"నాకు నీ మీద వలపేమీ పొంగిపోవడం లేదు."

ఆ మాటకు అనూరాధ హృదయం ఎక్కడ దెబ్బ తినాలో అక్కడే దెబ్బ తిన్నది.

* * *

"ఏమండీ ... కాఫీ తీసుకుని వెళ్లండి."

"......"

"మిమ్మల్నే. కాఫీ తీసుకోండి—"

"అవసరం లేదు."

"అయితే తొందరగా భోజనానికి వచ్చెయ్యండి."

"హోటలుంది."

"ఏమిటండీ మీ ధోరణి?"

"ఏం దుర్మార్గుడుగా కనిపిస్తున్నావా!"

"అవేం మాటలండీ! ఏమండీ, మీకు చేతులెత్తి మొక్కుతాను, అలా మాట్లాడకండి—"

(తరువాయి 60 వ పేజీలో)

# అనూరాధ

(15 వ పేజీ తరువాయి)

"అవును. నా మాటలు నీకు ఘోరంగానే ఉంటాయి కాని, నేను చేతగాని చవటాయిని. అందుకే నీలా నిండు కుండలా ..."

"ఏమండీ, ఏమండీ!" ఆపైన మాట్లాడలేక పోయింది అనూరాధ—రఘును చుట్టేసుకుని బావురు మన్నది అనూరాధ.

రఘు విడిపించుకోలేక నిలబడిపోయాడు.

"ఏమండీ ... నన్ను చిత్రవధ చెయ్యకండి."

"ప్లీజ్, అనూ! అనవసరంగా కన్నీళ్ళు వృథా చెయ్యకు. నా పట్టుదల సంగతి, నా సంగతి నీకు తెలుసుగా? వదిలిపెట్టు."

"ఊహుఁ. మీరు నాకు సమాధానం చెప్పండి."

"బలవంతమా?"

"కాదు. ప్రార్థన. నా తప్పేమిటి?"

"నన్ను అడుగుతున్నావా!"

"అవును. ఈ ఒక్క ప్రశ్నకు జవాబు చెప్పండి, చాలు."

"......"

"వ్రాయడం చేతకాదని, రచనలు చేయలేనని చెప్పడం తప్పా?"

"నీవు ప్లీడరుగారి అమ్మాయివి. నీతో నేను వాదించ లేను."

హతాశురాలై నిలబడిపోయింది అనూరాధ.

రఘు పెద్ద పెద్ద అడుగులు వేసుకుంటూ వెళ్ళి పోయాడు.

అనూరాధ శూన్యంలోకి చూస్తూండిపోయింది. అనూరాధకి ఎంత ఆలోచించినా రఘులోని మార్పేమిటో అంతుపట్టలేదు. బహుశా అత డనుకున్న పేరు ప్రఖ్యాతులు సంపాదిస్తే, నన్నా రఘు తనతో మామూలుగా ఉంటాడేమో అనుకున్నది. అంతకన్న ఎక్కువ ఆలోచించలేకపోయింది.

తెల్లకాగితాలు వరసచేసి అట్టకు పిన్ చేసింది. పెన్ నిండా ఇంక్ పోసి, తలుపులు వేసుకుని కూర్చున్నది. మంచి కథ వ్రాయాలి, వ్రాసి తీరాలి. ఎలా? అసలు కథంటే ఏమి ఉండాలి? హీరో... హీరోయిన్... ఒక విలన్. సినిమాలు జానపదాలు, సాంఘికాలు, పౌరాణికాలు అన్నీ వరసగా గుర్తు చేసుకున్నది, అవన్నీ కలిపి ఒక చిన్న కథ వ్రాద్దామని. కాని, ఎలా? ఒకదానిలో సంభాషణలు గుర్తు రావడం లేదు. కథ కథలా వ్రాద్దామంటే ... అసలు మొత్తం కథ ఎలా మొదలయిందో, ఎలా నడిచిందో, ఎలా ముగిసిందో... పాడు! ఒక్కటా, రెండా? ఎన్ని రూపాయలో పోసి ఒక్కొక్కటి అయిదు సార్లు, ఆరుసార్లు చూసింది. అయినా ఏం లాభం? అన్నీ అక్కరకు రాని చుట్టాలే అయి కూర్చున్నాయి.

ఇంతలో దొడ్డి తలుపు చప్పుడు వినిపించింది— ఉస్సురంటూ పెన్ మూసేసి, అక్కడ పెట్టేసి లేచి వెళ్ళింది.

"నేనమ్మా" అంది ఒక మహాకాయం తలుపు సందుల్లో నుండి వచ్చేస్తూ.

"ఓ! మీరా, పిన్నిగారూ? రండి." అనూరాధ.

"ఏం చేస్తున్నా వమ్మా?" ఆవిడ అతి చనువుగా తుట్టూ వెతుక్కున్నది.

వెంటనే గ్రహించి పీట వేసింది — "కూర్చోండి" అని అనూరాధ.

"ఏం కూర్చోండిలే, అమ్మా" అని సాగదీసు కుంటూ మంచి సాఫీగా కూర్చున్నది ఆవిడ.

"......"

"ఏదీ, ఏ పనికి ఖాళీయే ఉండటం లేదు. నేను వద్దు మొర్రో అంటే వినకుండా 'మేము ఉద్యోగాలకు పోతే మీ రొక్కరు ఉండాలని' అని బలవంతం చేసి కోడళ్ళిద్దరూ ఆ లేడీస్ అండ్ జెంటిల్‌మెన్ క్లబ్‌లో చేర్పించారు. దానితో నేను 'ఊఁ' అని ఊపిరి పీల్చు కోలేకపోతున్నాను." ఆయాసంగా వెళ్లబోసుకున్నది సొంతగోడు, కాస్త విచారం ప్రకటిస్తూ, లోపల గర్వం దాచుకుని.

"పోనీలెండి. కాస్త తోచిన ట్లుంటుంది."

"ఆఁ అలాగే ఉంది." సాగదీసింది ఆమె.

"దానికేముంది లెండి!"

"కాని, నీతో ఒక మాట చెప్పాలని వచ్చా నమ్మాయ్!"

"ముందీ టిఫిన్ తీసుకోండి." చిన్న కేక్, కాస్త మిక్చరు ప్లేటులో పెట్టి ముందుకు తోసింది అనూరాధ.

---

అటు—ఇటు

**మేధావులు ఇతరులకు తమలోని భావాలను చెప్పాలనే తపనతో మాట్లాడుతుంటారు. మూర్ఖులు మాట్లాడాలనే తపనతో ఇతరుల మేధ చెడగొడుతుంటారు.**

---

"తరవాత తీసుకుంటానులే." మొహమాటపడుతూ అన్నది ఆవిడ.

"తీసుకుంటూ చెప్పండి. ఫర్వాలేదు." అనూరాధ కాస్త నొక్కి చెప్పింది.

"అబ్బ! ఎందుకమ్మా ఇప్పు డివన్నీ?" తీసు కుంటూ ఇబ్బంది ప్రకటించింది ఆవిడ.

"ఏమున్నాయి లెండి!" వినయంగా సర్దింది.

"ఏమున్నా యంటావా ఇన్ని పెట్టి? కాని, అమ్మాయ్, నా మట్టుకు నాకు స్వీట్ అంటే ప్రాణం అనుకో. మా పెళ్ళయిన కొత్తలో మా అమ్మ ఇంత పెద్ద పెద్ద డబ్బాలలో పంపించేది వేరింటి కాపురం చేసుకోలేనని. పాలకోవాలు, మైసూరుపాక్‌లు... అందులోనూ ఈ కేక్ ఉందే—ఇది మరీ ఇష్టం."

"ఈ ఒక్కటి వేసుకోండి." అనూరాధ మరొకటి వెయ్యక తప్పలేదు.

"అహఁ మాటవరసకి చెప్పా! మీ ఇంట్లోవన్నీ ఖాళీచేద్దామనే దురుద్దేశంతో మాత్రం కాదు." పెద్ద పెట్టున ఒళ్ళంతా కదుపుకుంటూ నవ్వింది.

"ఆఁ దానికేముంది లెండి! కొందరికి ఇష్టముంటాయి. కొందరికి ఇష్టం ఉండవు. అందుకని ఒక్కటి పెట్టాను." సర్దింది పొడిపొడిగా అనూరాధ.

"నిజమే నమ్మాయ్! మా కోడళ్ళిద్దరికీ ఈ కేకులంటే పరమ డోకు. ఎప్పుడూ చెయ్యరు. మహా రుచిగా చేశావమ్మా—ఏదీ ఒక్కటి వెయ్యి. అడిగి తింటున్నానని ఏమనుకోవద్దమ్మాయ్." విచిత్రంగా నవ్వింది.

"అహఁ అలాంటిదేం లేదండి. ఇలా అడిగి తినే వాళ్ళంటే నా కెంతో ఇష్టం." అనూరాధ నమ్మబలికింది.

"ఈ వాడ కట్టులోనే నీ అంత నెమ్మదైన పిల్లలు నాకు కనబడలేదమ్మా."

"... ..."

"చూడమ్మా, అనూరాధా! నీకు బాగా వీణ వచ్చునటగా?"

"ఆఁ ఏదో కొద్దిగా."

"కొద్దిగా ఏమిటి? మొన్న రాత్రి నీవు వాయిస్తుంటే లేచి వచ్చి విందామా అనుకున్నాను."

"మీరు మరీ పొగుడుతున్నారు."

"చూడమ్మా, వచ్చే ఆదివారం మా క్లబ్ వార్షికోత్సవం. అందులో నువ్వు ప్రార్థన గీతం పాడాలి."

"అబ్బే! వీలుపడదండీ."

"చదువుకున్న దానివి. నీకు సిగ్గేమిటమ్మా?"

"......"

"ఆయన ఒప్పుకోరా?" సూటిగా అడిగిం దావిడ.

భర్త ఒప్పుకోడని చెప్పడానికి అనూరాధ సంస్కారం అంగీకరించలేదు. "అలాంటిదేం లేదండీ" అని నసిగింది.

"అయితే మరో రెండు రోజుల్లో వస్తాను. ఆలోచించి చెప్పు." అంటూ బ్రేవ్‌మని తేన్చి లేచిం దావిడ నవ్వుతూ.

కేక్ డబ్బా చూసుకుని గతుక్కుమన్నది అనూరాధ.

ఆవిడ తిండిపుష్టిని ఎలా అభినందించాలో తెలియకుండా పోయింది అనూరాధకు.

ఆవిడ యమకష్టంతో గడప దాటుతూ, "అమ్మాయ్!" అన్నది.

ఆలోచనల నుండి ఇక బాగుండదని తేరుకుని పలికింది అనూరాధ.

"అబ్బాయ్ నిన్ను చాలా ఇష్టపడతాడా?"

"ఆఁ."

"కాని, ఈమధ్య ఏదన్నా మాటా మాటా వచ్చిందా?"

"అహఁ అలాంటి దేం లేదు."

"కాస్త ఎడమోహము, పెడమోహముగా ఉంటే అడిగాను."

"కాదు... లేదు లెండి."

"తల్లిలాంటి దాన్ని నేను. నీ కెప్పుడు ఏ అవసరం వచ్చినా ..."

"......"

"చూడమ్మా! అత నెక్కువగా కోపం తెచ్చుకునే మనిషనుకుంటాను. పైగా, ఈమధ్య ఆ రఘూస్నీతో... ఎందుకులే, అమ్మా ... నీ పచ్చని ముఖం ఇలాగే కళకళలాడుతూ ఉండాలి" అని ఆవిడ శక్తి కొలది దీవించి వెళ్ళిపోయింది.

బొమ్మలా నిలబడిపోయింది అనూరాధ. రఘు అనూరాధ ఎరగని మనిషేమీ కాదు. 'ఆవిడ అంత అబద్ధం ఎందుకు ఆడుతుంది?' ఏమిటో పిచ్చెక్కినట్లుంది అనూరాధకి. దాన్నెలా సరిదిద్దాలి? నిజంగా రఘు ... ఓహ్, భగవాన్! ఆ ఒక్క ఆపదనుండి మాత్రం నన్ను రక్షించు.'

• • •

"లైట్ తీసెయ్యనా?" అడిగింది నెమ్మదిగా అనూరాధ.

"ఏం?" కరుకుగా ఉన్నది రఘు స్వరం.

"ఆహాఁ ఏం లేదు. నిద్రపడుతూందా అని."

"ఓహో!" ఆ అక్షరాల్లో ఎందుకు అంత విచిత్రమైన ధ్వని కలిగిందో అర్థం కాలేదు అనూరాధకి.

రెండు క్షణాలు అలా చూసింది. మెల్లిగా బటన్ నొక్కి పక్కలో చేరబోయింది.

"ఎందుకు?" బాకులా ఉన్నదా మాట.

"కథ వ్రాద్దా మనుకున్నాను. మరల..."

"కథ వ్రాయ నక్కరలేదు."

"......"

"ఇక్కడ పడుకోకు."

"......"

"ఏయ్! నీకే చెప్పేది! ఇక్కడ పిల్లేదు. ఫో ... ఆ పక్క గదిలో పడుకో."

"......"

"చెపుతూంటే నీక్కాదూ? వెళ్ళు. నాకు నిద్ర పట్టదు నీవు ఉంటే."

"......"

"వెళ్ళు. నాక్కోపం తెప్పించకు. నాక్కోపం వస్తే మనిషిని కాదు."

"......"

"వెళ్ళు..."

కళ్లనిండా నీళ్ళతో ఆ గదిలోనుండి వెళ్లిపోయింది అనూరాధ. అర్థంచేసుకోలేని దాన్ని దేన్నో అనుభవం ఇస్తుంటే అందుకుంటూ ఆ రాత్రంతా గడిపింది.

తనది అంత పిచ్చిమనస్సు ఎందుకా? అని ఒకసారి, తన తప్పు ఏమిటూ? అని ఒక సారి—ఎన్నోసార్లు తనని తాను నిందించుకుంటూ గడిపింది అనూరాధ.

• • •

"కాఫీ తీసుకుని వెళ్లండి."

"......"

"మిమ్మల్నే! కాఫీ తీసుకుని వెళ్లండి." దారి కడ్డంగా నిలబడింది అనూరాధ.

"ఏం, బలవంతమా?"

"ఎలాగైనా అనుకోండి. కాని, నా కామాత్రం అర్హత ఉన్నది."

"ఓహ్! ఎందుకనో?" వెటకారంగా అన్నాడు రఘు.

"ఎందుకనా? మీచేత తాళి కట్టించుకున్నందుకు."

"నా కిష్టం లేకపోతే?"

"నేనేమీ టెరిలీన్ షర్ట్‌ని కాదు మీ కిష్టం లేకపోతే అనుకోవడానికి. నేను మనిషిని."

"అలాగా!"

"మీ భార్యని."

"ఇది ఇంకా భేషుగ్గా ఉంది!"

"ఏమండీ! నేనేం తప్పు చేశానండీ?"

"నీ తప్పు ఒప్పులతో నాకేమీ పని లేదు. నా ఇష్టమే ప్రధానం..."

"నేను మనిషినని, నాకు మనస్సుందని ..."

"రచయిత్రిగారికి నా అభినందనలు. మీ ఉపన్యాసం నేను వినదలుచుకోలేదు." తప్పించుకుని వెళ్లబోయాడు.

భుజం పట్టి నొక్కి ఆపుచేసింది అనూరాధ.

"ఒక్క మాట." కన్నీళ్ళు జలజలా రాలాయి.

"కన్నీటితో నన్ను బంధించాలనుకుంటున్నావా?"

"కాదు. ఒకే ఒక్క ప్రశ్న అడగా లనుకుంటున్నాను."

"......"

"అడగనా?"

"అది నీ హక్కేమోకదూ?"

"అవును. అయినా అలా అడగటం లేదు."

"అయితే నేను సమాధానం చెప్పను."

"కాదు, చెప్పాలి."

"ఎందుకని?"

"అయితే హక్కుగానే అడుగుతున్నాను. సమాధానం చెపుతారా?"

అంతకంతకు తిక్కగా ఉన్నది అనూరాధకి.

"......"

"నేనంటే మీ కంత అసహ్యంగా ఉన్నదా?"

"అవును."

"ఒకప్పుడు నా అందంకోసం ఎంతో ..."

"అందంతో మనిషిని కొనలేము."

"నేను మిమ్మల్ని నిండుగా ప్రేమించాను. నిండు మనస్సు మీ కిచ్చాను."

"అది నీ దౌర్భాగ్యం."

"నన్నెంతో ప్రేమిస్తున్నానని చెప్పేవారే!"

"చెప్పేవాడినేమో?"

"పోనీ, ఒక్క మాట. నేను మీకు మునుపు ఇచ్చినంత సుఖం ఇవ్వలేకపోతున్నానా?"

"సుఖం నువ్వివ్వడం ఏమిటి? నేనే సంపాదించుకుంటున్నాను."

---

**వక్తలు**

**ఆరితేరిన వక్తలంతా చిల్లిబొచ్చె లాటివారు. వాటిలో ఏమీ నిలవదు. అంతా కారిపోవలసిందే.**

—సిమ్మన్స్

---

చకచకా వెళ్లిపోయాడు రఘు, రెండో మాటకు తావు లేకుండా.

బిత్తరపోయి నిలబడిపోయింది అనూరాధ.

ఆ మాటలే ... ఆ చివరి మాటలు సుడి తిరిగాయి అనూరాధ మనస్సులో. అవును, మగమహారాజులు. ఉడికిపోయింది అనూరాధ అణువణువు.

• • •

"మీ రిక ఇంట్లో భోజనం చెయ్యరా?" సూటిగా అడిగింది అనూరాధ.

"కాఫీ కూడా తీసుకోను." బూట్ పాలిష్ చేసుకుంటూ చెప్పాడు రఘు.

"ఎందుకని?"

"......"

"ఎన్నాళ్లిలా?"

"మనం త్వరలో విడిపోతాం."

"అంటే?"

"నీకు విడాకులిస్తాను."

"ఏమండీ!" ఒక్క పట్టున రఘు గుండెల్లోకి ఒదిగిపోయింది అనూరాధ. వెక్కివెక్కి ఏడ్చింది. "మీకు చేతులెత్తి మొక్కుతాను. ఆ మాట మాత్రం అనకండి."

"అన్నా, అనకపోయినా జరిగే దదే."

"వద్దు, వద్దు... నేను ... డాక్టర్ని కన్సల్ట్‌చేద్దాం. నేను తల్లిని కాను. మీరు చెప్పినట్లు కథలు వ్రాస్తాను."

"......"

"కాని, నాకు దూరంగా మీరు వెళ్లిపోతారని అనకండి, భరించలేను."

"స న్నాలోచించుకోనీ!"

"కాఫీ తాగి వెళ్లండి."

"థాంక్యూ."

• • •

"అనూ!"

"......"

"అనూ! ప్లీజ్! ఒక్కసారి కళ్ళు తెరిచి నన్ను చూడు."

"......"

"అనూ!"

"......"

"అనూ! మరి నా మీద కోపం వచ్చిందా?"

"......"

"అనూ! నువ్వంటే నా కెప్పుడూ ఇష్టమే."

"అనూ! నేను నిన్ను తప్ప మరో స్త్రీని కన్నెత్తి చూడలేదు, తెలుసా?"

"......"

"అనూ! డాక్టర్ని జాగ్రత్తగా కన్సల్ట్ చేద్దుముగా?"

"......"

"అనూ! నేనేమై పోవాలని ఇలా తొందరపడ్డావు?"

"......"

"అనూ! ప్లీజ్! నాతో మాట్లాడు."

"......"

"అలా చూడకు. నాకు పిచ్చెక్కుతోంది."

"......"

"అలా నవ్వకు, నా అణువణువూ కోసేస్తున్నావు."

"......"

"నన్ను క్షమించవా, అనూ?"

"ఛ! అవేం మాటలండీ!"

"మరి నాతో ఎందుకు మాట్లాడటం లేదు?"

"ఏం లేదు. నా మీద మీకు కోపం పోయిందా?"

"నీ మీద నా కెప్పుడూ కోపం లేదు. కాని, వతి నే అలా ప్రవర్తించాను. అందుకు, ఆ పొరపాటుకు నన్ను క్షమించవా?"

"......"

"అనూ! నీవు మంచి మందులు తీసుకో. త్వరగా కోలుకుంటే ... తొందరగా తల్లివి కావాలి."

"......"

"అనూ! అలా నవ్వకు. ప్లీజ్!"

"......"

"నా కోపానికి నీ నిండు జీవితాన్నే బలి చేసేద్దామనుకున్నావా?"

"......"

"నీవు కళ్ళు మూసుకుని పడుకో. త్వరగా తగ్గిపోతుంది. డాక్టర్ ఫోను చేసి చెప్పగానే పరుగు పరుగున వచ్చాను."

"......"

"అనూ! నీవు నమ్మితే ... నేను నిన్నిలా చేసే వరకు మనిషిలా ఉండలేక పోయాను, తెలుసా?"

"......"

"నా అనూ కేమీ జరగకూడదని ఎందరి దేవుళ్ళకు మొక్కానో!" \

"......"

"మనం ... నీవు కాస్త కోలుకున్నాక తిరుపతి వెడదాం. తిరుపతిలో వెంకటేశ్వర స్వామి దివ్య సన్నిధిలో నా పాపాన్ని క్షమించుదువుగాని. కళ్లు మూసుకో. అహా అలా కాదు. సరిగ్గా... ఆఁ అలా ... విశ్రమించు... నిద్రపో."

"అనూ!"

"......"

"ఈ అమ్మాయి పేరు గౌరి. నీకు ఒంట్లో అంత బాగుండటం లేదుగా ... ఇంట్లో పని చేసుకుంటుందని తీసుకొచ్చాను."

రఘు పరిచయం చేశాడు తన వెనక భయంగా నిలబడ్డ పాపని. అనూరాధ కళ్లు పెద్దవిచేసి చూసింది.

"ఏమంటావు?" రెట్టించి అడిగాడు రఘు.

"అందులో అనడాని కేముంది!" చిన్నగా నవ్వింది అనూరాధ.

రఘు హృదయం ఏదోలా అయింది.

"కాదు, అనూ!" ఏదో చెప్పబోయి ఆగి గౌరిని లోపలకు తీసుకెళ్లి వంట ఇల్లు చూపించాడు.

• • •

"అనూ!"

"......"

"ఆ పాప బాగానే వండుతూందే!"

"......"

"చిన్న పిల్ల అయినా ఇలా వండగలుగుతున్నందుకు మెచ్చుకోవచ్చు. కొంచెం కూర వేసుకో."

"వద్దు."

"పర్వాలేదు."

"ఉహూఁ నేను తినలేను."

"అనూ! నీవు మరీ చిక్కిపోయినట్లున్నావేం?"

"......"

"నీ కళ్లలో గంతులేసే కాంతులు, ఆ చిలిపిదనం అదీ నాకు కావాలి... నీవు రచనలు చెయ్యవద్దు. అసలు ఏమీ చెయ్యవద్దు." అనూరాధని గుండెలకు హత్తుకుని విండుగుండెతో అన్నాడు రఘు. అనూరాధ అవుననలేదు, కాదనలేదు.

• • •

"అనూ! నిద్రవస్తోంది, పడుకుందాం రావోయ్!" బద్ధకంగా పక్కమీద దొర్లుతూ పిలిచాడు రఘు.

అనూరాధ తల ఎత్తి చూడలేదు.

"అనూ! కథ వ్రాస్తున్నావా?" కళ్లు పూర్తిగా విప్పి అనూరాధను చూస్తూ అన్నాడు.

"......"

"ఓయ్, అనూ! కథ వ్రాస్తున్నావా? వద్దులేద్దూ. ఇదుగో..." గొణిగాడు చాలాసేపు రఘు.

కాని, అనూరాధ కలం ఆగలేదు. తల ఎత్తి చూడలేదు.

రఘు మెల్లగా లేచి వచ్చి అనూరాధ వెనకగా నిలబడ్డాడు.

అనూరాధ కలం కమనీయమైన వర్ణన చేస్తోంది.

రఘు చాలాసేపు చూసి అనూరాధ తలమీద చెయ్యి వేశాడు.

అనూరాధ అలా వ్రాసుకుంటూనే పోతూంది. రఘు మెల్లగా వంగి పెదవులతో అనూరాధ చెక్కిలి స్పృశించాడు. క్షణం ఆగింది రచన. కన్నులెత్తి రఘుని చూసింది. రఘు గుండెల్లో నుండి వేడి ఊపిరి అనూరాధ బుగ్గల్ని కాల్చేస్తూంది. అతని అణువణువు లోను చెలరేగుతున్న కోరికల్ని అతని శరీరం స్పష్టంగా చెపుతూంది. అనూరాధ గమనించింది. "ఐయామ్ సారీ!" తల వంచుకుని మళ్లీ వ్రాసుకోసాగింది. అనూరాధ కళ్లలో రకరకాల భావాలతో కలిసిపోయి ఉన్న నిర్లిప్తత, తలనట చూసి మరి మాట్లాడలేదు రఘు. మెల్లగా వెనక్కి తిరిగివచ్చి మంచం మీద పడుకున్నాడు. పరీక్షగా అనూరాధను చూశాడు. పాలిపోయిన చెక్కిళ్లు, అలిసిపోయిన కళ్లు, తడారిపోయిన పెదవులు, చిరాకు పడుతున్న ఫాలభాగం — రఘు ఏదో తప్పు చేసిన వాడిలా నాలిక కరుచుకున్నాడు. మొట్ట మొదటి సారిగా అతని గుండె లోలోపల పశ్చాత్తాపం తాలూకు భావం అలలా లేచింది.

• • •

"ఆఫీసుకు వెడుతున్నారా?" అమృతపు చినుకుల్లా అనిపించాయి ఆ మాటలు రఘుకి. ఎన్నో రోజుల తరవాత నిర్లిప్తతలో కాలం గడిపిన అనూరాధ అడుగుతున్న ప్రశ్న అది. చాలా ఆనందంగా వెనక్కి తిరిగాడు ఆశగా. కాని, వెనక నిలబడినది ఆ అనూరాధ కాదు. ఆ చిలిపి కళ్లు, ఆ ఉరికే చిరునవ్వులు అవేమీ లేవు. పరమ శత్రువుతో మాట్లాడే తీరులో నిలబడి ఉంది అనూరాధ.

"ఆఁ" అన్నాడు ఏమనాలో తెలియని రఘు.

"అయితే ఈ నవల పోస్టు చేస్తారా?" ఒక పెద్ద కవ రందించింది అనూరాధ.

"అలాగే." ఆ కవరు అందుకున్నాడు రఘు.

కొంచెం దగ్గరి కెళ్లి, "అనూ! చిన్న చిరునవ్వు పారవేస్తే ఈ భక్తుడు తృప్తిగా పోతాడు" అన్నాడు.

అనూరాధ నవ్వింది. కాని, అది చిరునవ్వు కాదు. రఘు గుండెని కోతకోసే నవ్వు. కరుకు కత్తిలాంటి నవ్వు. ఆ నవ్వులో ఏదో ఎత్తిపొడుపు లీలగా కదిలింది. రఘు మరి మాట్లాడలేదు. తలవంచుకుని వెళ్లిపోయాడు.

"అనూ! నవల పూర్తయింది. నా కోరిక, నీ కృషి ఫలించాయి. మరి ఇకనైనా నన్ను కాస్త కనికరిస్తావా?" చిలిపిగా నవ్వుతూ అడిగాడు రఘు.

పాడిపాడిగా నవ్వింది అనూరాధ.

"రా, అనూ! నీకోసం ఆ మంచం, ఈ హృదయం, ఈ వెన్నెల..." అనూరాధ నిశితంగా చూసింది. రఘు ఆపైన గుటకలు మింగాడు.

• • •

"అనూ! అనూ! నీ నవలకి ఉగాది ప్రథమ బహుమతి వచ్చింది. నాలుగువేల నాలుగు వందలు." మంచం మీద పడుకున్న అనూరాధని కదుపుతూ చెప్పాడు. అనూరాధ శరీరం చల్లగా తగిలింది రఘుకి. రఘు చేతుల్లో ఆ శరీరం బరువుగా, నిర్జీవంగా వేలాడింది. కెవ్వుమన్నాడు రఘు.

"ప్రియమైన శ్రీవారికి ...

మీకు అనుగుణంగా మీ కోరికల్ని నెరవేర్చడమే నా జీవితం. మీరు కోరుకున్నట్లు నన్ను వెన్నెల్లో కథ వ్రాస్తుంటే చూశారు. ఇంకా అనేక సమయాల్లో నన్ను ఎలా చూడాలనుకున్నారో అలా చూశారు. నా కొచ్చే పేరు ప్రతిష్ఠలు కూడా చూస్తారు. మీ కోరిక నెరవేరింది. నా జీవితం పూర్తయింది.

ప్రణామములతో . . .

—అనూరాధ."

• • •

"ఇప్పుడు చెప్పు, సరళా, ఇందులో నా తప్పు ఏమన్నా ఉందా? నేను అనూని ఎంతగా ప్రేమించాను! నన్ను అనూ ఎలా అపార్థం చేసుకున్నదో చూడు. ఇందులో నేను చేసిన తప్పుగాని, పాపం గాని ఏమిటి?"


పిచ్చివాడిలా జుట్టు పీక్కుంటూ అడిగాడు రఘు.

కళ్లు తుడుచుకుని, రెండు క్షణాలు నిశ్శబ్దంగా ఉండిపోయింది సరళ.

"కాని, అన్నా, ఒక శిల్పాన్ని మరో రూపంలో తీర్చిదిద్దాలంటే ఉన్న నామరూపాలు మారడం సహజమే కదా! ఒక్కొక్కప్పుడు ఉన్న రూపం పోవడం కూడా జరుగుతుంది."

"అంటే?" ఆపైన ఆలోచించలేకపోయాడు రఘు. *

ముఖ్యమైన వార్త




ఇప్పుడు సెలవరి రు. 10/- ల వాయిదా చెల్లుబడి మీద ప్రసిద్ధిచెందిన 1972 మోడల్ ఎయిర్ మార్షల్ ట్రాన్సిస్టర్ కొనండి. 5 సం. గ్యారంటీ, 4 బాండ్లు, వాతావరణ ప్రభావం లేనిది. బంగారు వన్నె కాబినెట్‌లో రంగు లైటు అమర్చబడినది. తగ్గించబడిన వెల రు. 260/- లు మాత్రమే. కొనువారు తమ పూర్తి పేరు, సరైన అడ్రసు ఇంగ్లీషులో ఇవ్వవలెను. సరుకు పార్సెల్ ద్వారా పంపబడును.

AIR MARSHAL AGENTS (WAP)
Gandhi Nagar, Delhi-31.